


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




పది రోజుల్లోనే లక్ష్యసాధనలో
**సగం దాటిన యోగాంధ్ర**
- కోటి మందికి పైగా పేర్లు నమోదు

9

# మాది పేదల ప్రభుత్వం



- ఏటా రూ.34 వేల కోట్లు పించన్లిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ
- 3 గ్యాస్ సిలిండర్ల డబ్బులు అకౌంట్లో జమ చేస్తాం
- జూన్‌లో అన్నదాత, తల్లికి వందనం పథకాలు అమలు
- నరేగా పనులు పూర్తి చేసి గ్రామాల్లో వెలుగులు నింపుతాం
- పెట్టుబడులతో రమ్మని పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చా
- ఇక 1నుంచి 15 వరకు దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ
- దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దే అందజేత
- రేషన్ వద్దనుకున్న వారికి డీబీటీ పద్ధతిలో నగదు చెల్లింపు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ
- గత పాలకులు స్కీముల పేరిట స్కాములు చేశారని వ్యాఖ్య
- చెయ్యేరులో 'పేదల సేవలో' పాల్గొన్న సీఎం చంద్రబాబు

2



## మహిళా రక్షణ దళానికి సెల్యూట్!

ఎక్స్ వేదికపై సీఎం చంద్రబాబు పోస్ట్

3

### అప్పుడు భ్రష్టుపట్టించి..

## ఇప్పుడు అడ్డగోలు అబద్ధాలు



- విద్యావ్యవస్థ ప్రక్షాళనకు నిరంతరం శ్రమిస్తున్నాం
- టెన్త్ మూల్యాంకనంలో మానవ తప్పిదం 0.25 శాతమే
- జగన్ రెడ్డి అసంబద్ధ నిర్ణయాలతో 12 లక్షల మంది విద్యార్థుల ప్రైవేటుబాట
- యూనిఫాం నుంచి చిక్కీల వరకు వైసీపీ రంగులతో విద్యావాతావరణం కలుషితం
- సరైన సన్నద్ధత లేకుండానే సీబీఎస్ఈ అంటూ గాలిమేడలు
- ఐబీ విధానం తెచ్చామంటూ కలల్లో బతుకుతున్న జగన్ రెడ్డి
- వైసీపీ హయాంలో వికృత రాజకీయ క్రీడలకు నిలయాలుగా వర్శిటీలు
- టెన్త్‌క్లాసులోనే పేపర్లు కొట్టేసిన ఘనుడు
- హుందాతనం ఆశించడం మా తప్పే
- అటు ప్రజా జీవితం, ఇటు వ్యక్తిగత జీవితంలోనూ విఫలజీవి
- జగన్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డ మంత్రి లోకేష్

4

## రాష్ట్రంలో ఉద్యోగాల జాతర

- కానిస్టేబుల్ అభ్యర్థులకు నేడు తుది పరీక్ష
- తొలి ఏడాదిలోనే 6,100 పోస్టుల భర్తీకి చర్యలు
- ఇది మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం
- ఎక్స్‌లో మంత్రి నారా లోకేష్

4

## డీఎస్సీ హాల్ టిక్కెట్లు విడుదల



- వెబ్‌సైట్, వాట్సాప్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
- 16,347 టీచర్ పోస్టుల భర్తీ
- మా నిబద్ధత నిరూపించుకున్నాం
- అభ్యర్థులు అత్యుత్తమ ప్రతిభ చూపించి విజయం సాధించాలి
- శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేష్

6

### పేదల సేవకే ప్రభుత్వం అంకితం

- సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా స్పష్టీకరణ

- వివరాలు 6 లో..

### పేదల సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో ప్రభుత్వం

- పింఛన్ల పంపిణీలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

- వివరాలు 7 లో..

### టీ ఇచ్చి, ఆపై పింఛను అందించి..

- లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించిన హోం మంత్రి అనిత

- వివరాలు 7 లో..

### పేదల పెన్నిధి సీఎం చంద్రబాబు

- పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత

- వివరాలు 8 లో..

చైతన్యరథం

# మాది పేదల ప్రభుత్వం

- ఏటా రూ.34 వేల కోట్లు పింఛన్లిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ
- 3 గ్యాస్ సిలిండర్ల డబ్బులు అకౌంట్లో జమ చేస్తాం
- జూన్‌లో అన్నదాత, తల్లికి వందనం పథకాలు అమలు
- నరేగా పనులు పూర్తి చేసి గ్రామాల్లో వెలుగులు నింపుతాం
- పెట్టుబడులతో రమ్మని పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చా
- ఇక 1నుంచి 15 వరకు దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ
- దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దే అందజేత
- రేషన్ వద్దనుకున్న వారికి డీబీటీ పద్ధతిలో నగదు చెల్లింపు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ
- గత పాలకులు స్కీముల పేరిట స్కాములు చేశారని వ్యాఖ్య
- చెయ్యేరులో 'పేదల సేవలో' పాల్గొన్న సీఎం చంద్రబాబు




ముమ్మిడివరం (చైతన్య రథం): అధికారం చేపట్టిన 11 నెలల్లోనే కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలకు సంక్షేమం అందిస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నట్టు సీఎం చంద్రబాబు వెల్లడించారు. దేశంలోనే ఏడాదికి రూ.34 వేల కోట్లు పింఛన్లకు వెచ్చిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అంటూ.. భగవంతుడు కనికరిస్తే భవిష్యత్‌లో పింఛన్లు పెంచుతామని ప్రకటించారు. అవినీతిరహిత వ్యవస్థకు శ్రీకారం చుట్టామన్నారు. గత పాలకులు స్కీముల పేరుతో స్కాములు చేశారని, రాజకీయ ముసుగులో నేరాలు–ఘోరాలకు పాల్పడ్డారని విమర్శలు గుప్పించారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. తప్పు చేసే వారిని చండశాసనుడిలా వెంటాడుతానన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం చెయ్యేరులో 'పేదల సేవలో' సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ శ్రామికులు రత్నమ్మ, మరియమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పింఛన్లు అందజేశారు. అనంతరం ప్రజావేదిక బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

## పింఛన్లతో పేదల కళ్లలో ఆనందం

మనది పేదల కోసం పనిచేసే ప్రభుత్వం. మన దేశంలో పింఛన్లు ప్రతి నెలా 64 లక్షల మందికి ఇస్తున్నాం. 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు అందించాం. గత ప్రభుత్వంలో ముక్కుతూ మూలుగుతూ పింఛన్లు ఇచ్చారు. రూ.200 పింఛనును రూ.2 వేలు చేసింది మన ప్రభుత్వమే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ.3,000 పింఛను రూ 4000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ.10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ప్రతి నెలా 1న ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్టే పింఛన్లూ అందిస్తున్నాము. భగవంతుడు కనికరిస్తే భవిష్యత్‌లో పెన్షన్లు పెంచుతాం. భర్త చనిపోతే భార్యకు పెన్షన్ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం. గత ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు వితంతు పింఛను ఇవ్వలేదు. నేడు 71,380మందికి రూ. 4 వేలు అందించాము. భర్త చనిపోయిన వారు అనాథగా మిగిలిపోకూడదని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. అలాగే ఈనెలలో 2 నెలల పింఛను కలిపి తీసుకునే లబ్ధిదారులు 1,22,975 మంది ఉండగా, 3 నెలల ఫింఛను కలిపి తీసుకునేవారు 9176 మంది ఉన్నారు. వీరికి రూ.111.41 కోట్లను విడుదల చేశాము. మనకంటే ధనిక రాష్ట్రాలున్నాయి. వారికి ఆదాయమూ ఎక్కువ వస్తోంది. కానీ వారికంటే మనమే ఎక్కువ పింఛను ఇస్తున్నాం. మహారాష్ట్రకు దేశంలోనే అన్ని రాష్ట్రాలకంటే ఎక్కువ ఆదాయం వస్తున్నప్పటికీ వారు పింఛను కింద ఇచ్చేది రూ.1000 మాత్రమే. తెలంగాణలో రూ.2,500 ఇస్తున్నారు. ప్రతి ఇంటికీ పెద్ద కొడుకుగా ఉంటానని నేను చెప్పిన మాట నిలబెట్టుకున్నాను. ఏడాదిలో 100 రోజులు కష్టపడితే రూ.30 వేలు వస్తాయి. నేను నెలకు రూ.4 వేలు లెక్కన 12 నెలల్లో రూ. 48 వేలు ఇస్తున్నాను. వారికొచ్చే ఆదాయం కంటే నేనిచ్చే పింఛనే ఎక్కువ అని చంద్రబాబు వివరించారు.

## దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ

జూన్ 1నుంచి రేషన్ దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ చేయబోతున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేస్తామన్నారు. రేషన్ వద్దనుకునే వారికి డీబీటీ పద్ధతిలో నగదు చెల్లిస్తామని, గతంలో డోర్ డెలివరీ పేరిట ఇచ్చినట్టే ఇచ్చి మళ్లీ వాళ్లే తీసుకుని కాకినాడ పోర్టుకు తీసుకొచ్చి మాఫియా రాజ్యాన్ని నడిపారని చంద్రబాబు దుయ్యబట్టారు.

## అండగా ఉండి ఆదుకుంటాం

కోనసీమలో వరి ఎక్కువ పండటంతో ఇక్కడి ప్రజలు ఎక్కువగా రైస్ తిని అనారోగ్యం పాలవుతున్నారు. డయాబెటీస్ వల్ల పోలిశెట్టి దుర్గాప్రసాద్ కాలు కోల్పోయాడు. అతనికి పింఛను మంజూరు చేస్తున్నాను. బీటెక్ చదివిన అతని కుమార్తె సత్య అనితకు ప్రభుత్వం తరపున రూ.లక్షా 50వేలు, ఉద్యోగం ఇస్తాము. అలాగే బీఎస్సీ కంప్యూటర్స్ చేసిన సాయి లక్ష్మీ చంద్రకు కూడా ఉద్యోగమిచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. రాష్ట్రంలో 5 లక్షలమంది వర్క్ ఫ్రమ్ హెూమ్ చేస్తున్నారు. దీనిపై మరింత శ్రద్ధ పెడతామని చంద్రబాబు ప్రకటించారు.

## నాలుగు నెలలకు ఒకసారి గ్యాస్ డబ్బులు

ఈ ఏడాది జూన్‌లో డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి పోస్టింగులు ఇస్తాం. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు చొప్పున జమ చేస్తాం. అన్నదాత కింద అర్హులైన ప్రతి రైతుకూ ఏటా రూ.20 వేలు ఇస్తాం. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జీవో రద్దు చేశాం. మత్సకారుల సేవలో భాగంగా రూ.20వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. రూ.5కే అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం. త్వరలో నియోజకవర్గానికో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం. ఇప్పటికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ రీయింబర్స్ మెంట్ కు ఉత్తర్వులు ఇచ్చాం. పవర్ లూమ్‌లకు 500, హ్యాండ్‌లూమ్‌కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాము. స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేశాము. గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించాము. ఎస్సీ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం సాధించాము. దేవాలయాల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులను పాలకమండళ్ల సభ్యులుగా నియమించాము. వేద విద్య అభ్యసించే నిరుద్యోగులకు యువగళం కింద నెలకు రూ.3 వేలు ఇస్తున్నాము. దీపం పథకం కింద ఆడబిడ్డలకు 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాము. ఇకపై ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఆడబిడ్డల అకౌంట్‌కే నేరుగా గ్యాస్ డబ్బులు జమ చేస్తామని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

## వెనకబడిన వర్గాలకు ఆర్థిక చేయూత

వెనకబడిన వర్గాల కోసం పనిచేసే పార్టీ తెలుగుదేశం. మొన్నటి బడ్జెట్‌లో బీసీల అభివృద్ధికి రూ.47,456 కోట్లు కేటాయించాము. అధికారంలోకి రాగానే ధాన్యం రైతులకు రూ.1,670 కోట్లు విడుదల చేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నాం. గత ప్రభుత్వంలో పంచాయతీలకు రూ.990 కోట్లు బకాయిలు పెట్టి పోయారు. ఆ డబ్బులు ఇచ్చి ఫైనాన్స్ కమిషన్ డబ్బులు తెచ్చాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఒక్క రోజులోనే అన్ని పంచాయతీల్లో పనులు ప్రారంభించారు. పల్లెపండుగ కింద రూ.4,500 కోట్లు వెచ్చించి 30 వేల పనులకు శ్రీకారం చుట్టాం. ఇప్పుడు మళ్లీ ప్రారంభిస్తున్నాం. వాట్సాప్ సేవలకు శ్రీకారం చుట్టాం. నరేగా పనులు పూర్తి చేసి గ్రామాల్లో వెలుగులు తెస్తున్నాం. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 94 పథకాలకు కేంద్రం ఇచ్చిన డబ్బులు దారి మళ్లించి రాష్ట్రాన్ని బ్లాక్ లిస్ట్ లో పెట్టే పరిస్థితి తెచ్చారు. వీళ్లు దుర్వినియోగం చేసిన డబ్బులు తిరిగి చెల్లించి కేంద్ర పథకాలు పునరుద్ధరించాం. ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసి విద్యుదుత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. సోలార్ రూఫ్ టాప్ పథకం కింద 35 లక్షల కుటుంబాలకు సౌర విద్యుత్ యూనిట్లు ఇవ్వాలనుకుంటున్నాం. అనుమతులు రాగానే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల సూర్యఘర్ యూనిట్లు ఇస్తాం. ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్ల వరకు సౌర ప్యానెళ్లు ఉచితంగా ఇస్తాం. బీసీలకు కేంద్రం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రూ.20 వేలు సమకూరుస్తాం. విద్యుదుత్పత్తి చేసుకుని ఎలక్ట్రికల్ వాహనాలు కూడా ఉపయోగించుకోవచ్చని చంద్రబాబు వివరించారు.

## మహిళా భద్రతకు ప్రత్యేక చర్యలు

మహిళల భద్రతకు శక్తి టీంలు ఏర్పాటు చేశామని చంద్రబాబు వివరించారు. 'గత ప్రభుత్వంలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా దొరికింది. డగ్స్ అమ్మినా, తీసుకున్నా తాటతీస్తాను. ఈగల్ వ్యవస్థ తెచ్చి కట్టడి చేశాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో కనీసం ఒక్క రోడ్డు వేయలేదు. రాష్ట్రమంతటా రోడ్లపై గోతులు పెట్టి పోయారు. ఆ గోతులు పూడ్చేందుకు రూ.1,200 కోట్లు ఖర్చయింది. 20 వేల కిలోమీటర్ల రోడ్లు మరమ్మతులు చేశాం. గత ప్రభుత్వంలో చెత్త పైనా పన్ను వేశారుకానీ చెత్త మాత్రం తీయలేదు. మేం రాగానే చెత్త పన్ను రద్దు చేశాము. 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఈ ఏడాది అక్టోబర్ నాటికి తీసేస్తాం. ఆర్య వైశ్యుల ఇలవేల్పు కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాం. అమరావతిలో ఐదు ఎకరాల్లో పొట్టి శ్రీరాములు విగ్రహం నెలకొల్పుతాం. టీచర్లకు మేలు జరిగేందుకు 177 జీవో రద్దు చేశాం. పోలీసులకు రూ.213 కోట్ల సరండర్ లీవ్‌లకు డబ్బులు ఇచ్చాం. ఉద్యోగుల డబ్బులు, ప్రావిడెంట్ ఫండ్‌లు గత పాలకులు వాడేసుకున్నారు. మేం అధికారంలోకి వచ్చాక రూ.7,500 కోట్లు చెల్లించాం. అంగన్వాడీ, ఆశాలకు రూ.లక్షా యాభై వేల మేర లబ్ధి చేకూర్చేలా గ్యాట్యుటీ ఇచ్చాం. నవజాత శిశువులు కోసం 11 వస్తువులతో ఎన్టీఆర్ బేబీ కిట్లు తెస్తున్నాం. యువత కోసం పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల హామీ నిలబెట్టుకుంటాను. ఏపీలో ఎలా పెట్టుబడులు పెట్టాలని ఢిల్లీలో పారిశ్రామికవేత్తలు అడిగారు. ఇక్కడ సీబీఎన్ ఉన్నాడు... రండి అని చెప్పాను. జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. ప్రతి ఒక్కరూ ఇద్దరికంటే తక్కువ కాకుండా పిల్లల్ని కనాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

## కోనసీమ ఒకప్పుడు అందాలసీమ

కోనసీమ ఒకప్పుడు అందాలసీమ. ఇక్కడ తలసరి ఆదాయం తగ్గింది. తలసరి ఆదాయం, అభివృద్ధిలో కోనసీమ కంటే అనంతపురం ముందుంది. ఆక్వా పెంపకం, కొబ్బరి తోటల సాగుతో కొంతవరకే ఆదాయం వస్తోంది. పాడి పరిశ్రమలు కూడా అభివృద్ధి కావాలి. కోకో వేస్తే అదనపు ఆదాయం వస్తుంది. 90 వేల ఎకరాల్లో కొబ్బరి సాగువుతోంది. వీటిలో కోకో లేదా పశుగ్రాసం వేస్తే ఆదాయం రెట్టింపవుతుంది. కోనసీమ జిల్లాలో పేదలకు రెండు గేదెలు అందిస్తే వారు ఆర్థికంగా ఎంతోకొంత సంపాదించుకుంటారు. వీరికి సాయంపై చర్యలు తీసుకుంటాము. ఈ జిల్లాకువస్తే నా మిత్రుడు బాలయోగి గుర్తొస్తాడు. అతడు మామూలు కుటుంబంలో పుట్టి లా చేశాడు. దళితుడిని పార్లమెంటు స్పీకర్ చేసిన ఘనత టీడీపీదే. టీడీపీ అన్ని కులాలు, అన్ని వర్గాల పార్టీ. 1996లో గోదావరి తుఫాను సమయంలో నేను రాజమండ్రికి సచివాలయాన్ని తీసుకొచ్చి 15 రోజులు ఇక్కడి నుంచే పనిచేశానని గుర్తు చేసుకున్నారు.

## తప్పు చేస్తే తాట తీస్తా

ఇటీవల ఒక పాస్టర్ మరణాన్ని హత్యగా చిత్రీకరించి కొందరు విష ప్రచారం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలు, ఘోరాలు చేయడం వారికి అలవాటుగా మారింది. బాబాయ్‌ని చంపి గుండెపోటుగా ప్రచారం చేసి తెల్లారేసరికి నారాసుర రక్త చరిత్రగా చిత్రీకరించి డ్రామాలాడారు. గత ప్రభుత్వంలో టీటీడీలో కూడా అరాచకాలు చేసి ఇప్పుడు మనమేదో విఫలమైనట్టు విష ప్రచారం చేస్తున్నారు. ఒకప్పుడు హైదరాబాద్‌లో మత కల్లోలాలు సృష్టిస్తే టీడీపీ వచ్చాక మత సామరస్యాన్ని కాపాడింది. రాయలసీమలో ఎన్నికలు వస్తే బాంబులు అడిగేవారు.

- (మిగతా వివరాలు 3లో)

## నటశేఖర్ కృష్ణకు నివాళి

### -సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్

అమరావతి (చైతన్య రథం): నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా ఎన్నో విజయవంతమైన చిత్రాలను ప్రేక్షకులకు అందించి మెప్పించిన నటశేఖర్ కృష్ణ జయంతి పురస్కరించుకుని సీఎం చంద్రబాబు నివాళి ప్రకటించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'సినీ ప్రియుల అభిమానాన్ని చూరగొన్న తెలుగు సినీ కథానాయకుడు, సాహస నిర్మాత కృష్ణ జయంతి సందర్భంగా ఆయన సినీరంగానికి, కళామతల్లికి చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళి అర్పిస్తున్నాను' అని పేర్కొన్నారు.

## మహిళా రక్షణ దళానికి సెల్యూట్!

### ఎక్స్ వేదికపై సీఎం చంద్రబాబు పోస్ట్

అమరావతి (చైతన్య రథం): మనం బాలికలకు అవకాశం కల్పించినప్పుడు, వారు అడ్డంకులను అధిగమించడమే కాదు, రాబోయే తరాలకు సాధ్యమయ్యే వాటినీ పునర్నిర్వచిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ 'నేషనల్ డిఫెన్స్ అకాడమీ నుండి 17మంది మహిళా క్యాడెట్ల తొలి బ్యాచ్ పాసవడం దేశానికి చారిత్రాత్మక క్షణం. మన దేశానికి సేవ, రక్షణ కల్పించేందుకు గొప్ప లక్ష్యాన్ని సాధించి అడుగుపెడుతున్న మార్గదర్శక బిడ్డలకు హృదయపూర్వక అభినందనలు. మన సాయుధ దళాలను బలోపేతం చేయడంలో, సమాన అవకాశాలపట్ల మన నిబద్ధతను మరింతగా పెంచడంలో ఇదొక గర్వించదగ్గ అడుగు' అని సీఎం చంద్రబాబు కితాబునిచ్చారు.











అంబేద్కర్ కోనసీమ జిల్లా చెయ్యేరులో ఉపాధి హామీ శ్రామికుల రత్నం, మరియమ్మకు పింఛన్లు అందజేసిన అనంతరం వారితో ముచ్చటిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు.



# మాది పేదల ప్రభుత్వం

(2వ పేజీ తరువాయి)

మేమొచ్చాక ఫ్యాక్షన్ జాడ లేకుండా చేశాం. అంబేద్కర్, ఎన్టీఆర్, రంగా విగ్ర హాలనూ వదలకుండా విగ్రహాల రాజ కీయం చేస్తున్నారు. ఆర్థిక ఉగ్రవాదులు సమాజాన్ని అతలాకుతలం చేద్దామను కుంటున్నారు. వారి ఆటలు సాగనివ్వనని చంద్రబాబు హెచ్చరించారు.

### గోదావరి మృతులు కుటుంబాలకు రూ.2 లక్షల సాయం

పల్లంకుర్రు, మూలపాడు బ్రిడ్జ్, ముమ్మిడివరం, కాట్రేని కూడా ఆర్ అండ్ బి రోడ్డు, గోగులంక బ్రిడ్జ్ నిర్మాణం చేప డతాము. కుండలేశ్వరం ఫ్లడ్ బ్యాంక్ ఆధునీకరణ పనులకు నిధులు మంజూరు చేస్తాం. చెయ్యేరు గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేస్తాం. నియోజక వర్గంలో విద్యార్థినుల కోసం బీసీ రెసి డెన్షియల్ స్కూలు, కాలేజీ మంజూరు చేస్తున్నాను. ఇటీవల గోదావరిలో స్నానా నికి వెళ్లి విద్యార్థుల మృతి బాధించింది. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్ గ్రేషియా అందిస్తాము.

### పీ4తో పేదరిక నిర్మూలన

నా భర్త కేన్సర్‌తో చనిపోయాడు.నాకు ముగ్గురు ఆడపిల్లలు. నాకు సొంత ఇల్లు కూడా లేదు. పూట గడవడం కష్టంగా ఉంది. వితంతు పింఛను ఇప్పించి, ఇల్లు కట్టించా లని చెయ్యేరుకు చెందిన బంగారు కుటుంబం లబ్దిదారు మడికి లక్ష్మి కోరారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. 'మడికి లక్ష్మి భర్త కేన్సర్‌తో చనిపోవడం బాధి స్తోంది. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి. బిల్ గేట్స్ ఫౌండేషన్ ద్వారా బిల్ గేట్స్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో మెరుగైన సేవలకు ఒప్పందం కుదుర్చుకున్నాము. లక్ష్మి కుటుంబా నికి ప్రభుత్వం అండగా ఉంటుం ది. ఆమెకు పెన్షన్‌తో పాటు ఇల్లు కూడా కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటిం చారు. మార్గదర్శి నాగేంద్రరావు ప్రతిస్పందిస్తూ.. 'మేము చిన్న కుటుంబం నుంచి వచ్చాము. ఆక్వాలో సంపాదిం చాము. పేదలకు సాయం చేయాలని అనుకుంటున్నాము. మడికి లక్ష్మి కుటుంబానికి ఆర్థిక చేయూత అందిస్తాము. ఆమె ముగ్గురు పిల్లల చదువు, వైద్యఖర్చులు నేను భరిస్తానని హామీ ఇచ్చారు. చెయ్యే రుకు చెందిన బంగారుకుటుంబం అర్హురాలు సత్యవతి మాట్లాడుతూ'నా భర్త ఇస్త్రీ పనిచేస్తాడు. మాకు ఉండ టానికి ఇల్లు కూడా లేదు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. దీనిపై మార్గదర్శి ముందు కొచ్చి.. సత్యవతి కుటుంబానికి ఎటువంటి ఆర్థిక సాయం చేయడా నికైనా మేము సిద్ధంగా ఉన్నాము. అలాగే మరో ఐదు కుటుంబాలను దత్తత తీసుకుని ఆర్థికంగా ఆదుకుంటానని సీఎం సమక్షంలో స్పష్టం చేశారు.



# అప్పుడు భ్రష్టుపట్టించి..
# ఇప్పుడు అడ్డగోలు అబద్ధాలు

- విద్యావ్యవస్థ ప్రక్షాళనకు నిరంతరం శ్రమిస్తున్నాం
- టెన్త్ మూల్యాంకనంలో మానవ తప్పిదం 0.25 శాతమే
- జగన్ రెడ్డి అసంబద్ధ నిర్ణయాలతో 12 లక్షల మంది విద్యార్థుల ప్రైవేటుబాట
- యూనిఫాం నుంచి చిక్కీల వరకు వైసీపీ రంగులతో విద్యావాతావరణం కలుషితం
- సరైన సన్నద్ధత లేకుండానే సీబీఎస్ఈ అంటూ గాలిమేడలు
- ఐబీ విధానం తెచ్చామంటూ కలల్లో బతుకుతున్న జగన్ రెడ్డి
- వైసీపీ హయాంలో వికృత రాజకీయ క్రీడలకు నిలయాలుగా వర్సిటీలు
- టెన్త్‌క్లాసులోనే పేపర్లు కొట్టేసిన ఘనుడు
- హుందాతనం ఆశించడం మా తప్పే
- అటు ప్రజా జీవితం, ఇటు వ్యక్తిగత జీవితంలోనూ విఫలజీవి
- జగన్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డ మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో భ్రష్టు పట్టించిన విద్యావ్యవస్థను సరిదిద్దేందుకు ఎంతో శ్రమిస్తున్నామని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. అనాలోచిత, అసంబద్ధ నిర్ణయాలతో లక్షలాది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన జగన్ రెడ్డి.. నేడు విద్యా వ్యవస్థపై విమర్శలు చేయటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. ప్రజా జీవితంలోనూ, వ్యక్తిగత జీవితంలోనూ ఫెయిల్ అయిన జగన్‌రెడ్డి ఇప్పటికైనా బాధ్యతగా వ్యవహరించాలని హితవు పలికారు. చిన్నప్పుడే టెన్త్ పేపర్లు ఎత్తుకుపోయిన జగన్ నుంచి హుందాతనం ఆశించడం తమ తప్పేనన్నారు. పదో తరగతి పరీక్ష పేపర్ల మూల్యాంకనంపై జగన్, ఆయన బ్యాచ్ అవాస్తవ ఆరోపణలతో బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఈ ఏడాది 45,96,527 లక్షల విద్యార్థుల జవాబు పత్రాలను మూల్యాంకనం చేస్తే.. రీ కౌంటింగ్/ రీ వెరిఫికేషన్ తరువాత మార్కుల్లో వ్యత్యాసం వచ్చిన జవాబు పత్రాల సంఖ్య 11,175. మాత్రమే. అంటే 99.75 శాతం కచ్చితత్వంతో మూల్యాంకనం జరిగింది. మానవ తప్పిదం 0.25 శాతం మాత్రమే. వాస్తవం ఆ విధంగా ఉంటే ఏదో జరిగిపోయిందని జగన్ రెడ్డి గగ్గోలు పెట్టడం హాస్యాస్పదమని మంత్రి లోకేష్ తిప్పికొట్టారు. జగన్ హయాంలో విద్యావ్యవస్థను సర్వనాశనం చేయటంతో 12 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటు బాటపట్టారు. సీబీఎస్ఈ, ఐబీ అంటూ గాలిలో మేడలు కట్టారు. విశ్వవిద్యాలయాలను వికృత రాజకీయ క్రీడలకు నిలయంగా మార్చారు. విద్యార్థులకు అందించే కిట్లు, యూనిఫాం, చిక్కీలు, చివరికి కోడిగుడ్డుకూ వైసీపీ రంగులు పులిమి పవిత్రమైన పాఠశాలల వాతావరణాన్ని కలుషితం చేశారు. ఇన్ని చేసి దిగిపోతూ ఫీజులు, ఇతరత్రా కలిపి రూ.5,500 కోట్ల బకాయిలు మా నెత్తిన పెట్టిపోయారు. విద్యారంగాన్ని ఇంతలా నాశనం చేసిన జగన్‌రెడ్డి.. దాని ప్రక్షాళన కోసం నిరంతరం శ్రమిస్తూ సత్ఫలితాలు సాధిస్తున్న తమ ప్రభుత్వంపై విమర్శలు చేయటంపై మంత్రి లోకేష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## టెన్త్ పేపర్లు ఎత్తుకెళ్లిన ఘనత మీది

ప్రజా జీవితంలోనూ, వ్యక్తిగత జీవితంలోనూ ఫెయిల్ అయిన జగన్ రెడ్డి ఇప్పటికైనా బాధ్యతగా వ్యవహరించాలి. చిన్నప్పుడే టెన్త్ పేపర్లు ఎత్తుకుపోయిన మీ నుంచి హుందాతనం ఆశించడం తప్పే! యూనిఫామ్ దగ్గర నుండి చిక్కీ వరకూ పార్టీ రంగులు, మీ పేరు పెట్టుకొని ఇప్పుడు విలువల గురించి మాట్లాడటం మీకే చెల్లింది. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, ఉచితంగా ఇచ్చే పాఠ్యపుస్తకాలు రద్దు చేసిన మీరూ మాట్లాడట మేనా? అధికారంలో ఉన్నప్పుడు ఉపాధ్యాయులను మద్యం షాపుల ముందు కాపలా పెట్టిన జగన్‌రెడ్డి ఇప్పటికీ వారి పట్ల కక్షపూరితంగానే వ్యవహరిస్తు న్నారని మంత్రి లోకేష్ తప్పుబట్టారు.

## విద్యార్థులను సిద్ధం చేసిన తరువాతే..

జీఓ 117, ఇతర అసంబద్ధ నిర్ణయాల వల్ల జగన్ ఐదేళ్ల ఏలుబడిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 12 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్ల బాట పట్టారు. ఉపాధ్యాయులను, విద్యార్థులను సిద్ధం చెయ్యకుండానే వెయ్యి పాఠశాలల్లో సీబీఎస్ఈ పరీక్షా విధానాన్ని తీసుకొచ్చారు. నేను మంత్రి అయిన వెంటనే నిర్వహించిన టెస్ట్‌లో 90శాతం మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. పదో తరగతి ఫెయిల్ అయితే చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉంది,



ముఖ్యంగా ఆడపిల్లలు అయితే చదువు ఆపించి పెళ్లి చేస్తారు. వారి భవిష్యత్తు కోసం ఆలోచించే సీబీఎస్ఈ పరీక్షా విధానాన్ని వాయిదా వేశాం. ప్రణాళికాబద్ధంగా ఉపాధ్యాయులను, విద్యార్థులను సిద్ధం చేసిన తరవాతే సీబీఎస్ఈ పరీక్షా విధానాన్ని అమలు చెయ్యాలని నిర్ణయం తీసుకున్నామని మంత్రి లోకేష్ వివరించారు.

## ఐబీ తెచ్చింది కలలోనా?

ఐబి విద్యావిధానం తీసుకొచ్చానని జగన్ కల కంటున్నట్లు ఉన్నారు. ఐబి అమలు రిపోర్ట్ కోసం రూ.5 కోట్లు ఖర్చు చేసారే తప్ప ఐబి అమలు చెయ్యలేదు. ఇక టోఫెల్ చెప్పే ఉపాధ్యాయులు లేకుండానే అమలు చేసానని జబ్బలు చరుచుకోవడం జగన్‌కే చెల్లింది. రూ.4500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, కోడిగుడ్ల దగ్గర నుండి చిక్కీల వరకూ రూ.1000 కోట్లు బకాయిలు నా నెత్తిన పెట్టి పోయారు. జగన్ హయాంలో ఉపాధ్యాయుల బదిలీల కోసం నాటి మంత్రి డబ్బులు వసూలు చేసింది బహిరంగ రహస్యం. ఉన్నత విశ్వవిద్యాలయాలను రాజకీయ కేంద్రాలుగా మార్చి జగన్ ఆడిన వికృత క్రీడ అందరూ చూసారని మంత్రి లోకేష్ గుర్తు చేశారు.

## ప్రక్షాళనకు చర్యలు

మీరు భ్రష్టు పట్టించిన వ్యవస్థను గాడిన పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నాను. టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ ద్వారా రాజకీయాలకు అతీతంగా ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియ చేపడుతున్నాం. కేజీ నుండి పీజీ వరకూ పాఠ్య ప్రణాళిక మారుస్తున్నాం. వన్ క్లాస్ -వన్ టీచర్ లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నాం. పుస్తకాల బరువు తగ్గించాం, విలువలతో కూడిన విద్య అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసాం. విద్యార్థులకు అందించే కిట్స్ దగ్గర నుండి అనేక పథకాలకు మహనీయుల పేర్లు పెట్టాం. ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించాం, మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి ప్రారంభించాం. యూనివర్సిటీల పనితీరు మెరుగుపరిచేందుకు ఉత్తమ వ్యక్తులను వైస్ ఛాన్సలర్లుగా నియమిస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

## 99.75 శాతం కచ్చితత్వంతో మూల్యాంకనం

పదోతరగతి పరీక్ష పేపర్ల మూల్యాంకనంలో తమకు అన్యాయం జరిగిందని విద్యార్థులు భావించినప్పుడు రీ కౌంటింగ్/రీ వెరిఫికేషన్ కోరడం ఎప్పటినుంచో జరుగుతున్న ప్రక్రియ. ఈ ఏడాది 45,96,527 లక్షల విద్యార్థుల జవాబు పత్రాలను మూల్యాంకనం చేశారు. రీ కౌంటింగ్/ రీ వెరిఫికేషన్ తరువాత మార్కులలో వ్యత్యాసం వచ్చిన జవాబు పత్రాల సంఖ్య 11,175. అనగా 99.75 శాతం కచ్చితత్వంతో మూల్యాంకనం జరిగింది. మానవ తప్పిదం 0.25 శాతం మాత్రమే. ఈ ఏడాది కూడా 34,709 మంది విద్యార్థులు 66,363 స్క్రిప్టుల రీ కౌంటింగ్/ రీ వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 10,159 మంది విద్యార్థుల 11,175 స్క్రిప్టుల (16.8శాతం) వ్యత్యాసాలను గుర్తించి, సరిచేశారు. బాధ్యులపై చర్యలు కూడా తీసుకున్నాం. ఈ తేడాలు జగన్ రెడ్డి జమానాలో 2022లో 41,694 స్క్రిప్టుల రీ కౌంటింగ్/ రీ వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అందులో 8,235 స్క్రిప్టుల (20 శాతం) వ్యత్యాసాలను గుర్తించారు. 2023లో 61,887 స్క్రిప్టుల రీ కౌంటింగ్/ రీ వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అందులో 10,987 స్క్రిప్టుల (18 శాతం) వ్యత్యాసాలను గుర్తించారు. 2024లో 55,930 స్క్రిప్టుల రీ కౌంటింగ్/ రీ వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అందులో 9,231 స్క్రిప్టుల (17 శాతం) వ్యత్యాసాలను గుర్తించారు. మీ హయాంలో కనీసం ఈ వివరాలను బయట పెట్టే ధైర్యం కూడా చెయ్యలేదు. ఈ వాస్తవాలను మరుగున పెట్టి మాపై బురద జల్లడం సిగ్గుచేటని మంత్రి లోకేష్ మండిపడ్డారు.

## చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

ఇక పరీక్షల నిర్వహణ సరిగా లేదని, పేపర్లు లీకయ్యాయని నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. గ్రూప్ - 1 లాంటి కీలకమైన ప్రశ్నపత్రాలను హాయ్‌ల్యాండ్ లాంటి ప్రైవేటు రిసార్ట్‌లో వాచ్‌మెన్లతో దిద్దించింది మీరు కాదా? ధనదాహంతో లక్షలాది మంది యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడింది మీరు కాదా? ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. రీ వెరిఫికేషన్లో తేడాలు గుర్తించిన విద్యార్థులకు అర్హ్యయుకేటీల్లో అడ్మిషన్లకు జూన్ 10వరకు అవకాశం ఇచ్చాం. ఇతర అడ్మిషన్ల విషయంలో కూడా సమయం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

# రాష్ట్రంలో ఉద్యోగాల జాతర

- కానిస్టేబుల్ అభ్యర్థులకు నేడు తుది పరీక్ష
- తొలి ఏడాదిలోనే 6,100 పోస్టుల భర్తీకి చర్యలు
- ఇది మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం
- ఎక్స్‌లో మంత్రి నారా లోకేష్

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల జాతర మొదలైందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. గత ప్రభుత్వం ఖాళీగా వదిలేసిన 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి తొలి ఏడాది లోనే చర్యలు చేపట్టడం తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కానిస్టేబుల్ అభ్యర్థుల కు శారీరక దారుఢ్య పరీక్షలు పూర్తిచేయ గా... ఆదివారం తుది పరీక్ష నిర్వహించ బోతున్నాం. పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులకు మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆల్ ద బెస్ట్ చెప్పారు.

# అమరావతిలో క్వాంటం వ్యాలీ

- ఎంఓయూని ర్యాటిఫై చేస్తూ ఐటీశాఖ ఉత్తర్వులు
- వచ్చే జనవరి 1కి సిద్ధం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ఐటీ రంగ అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. రాజధాని అమరావతిలో క్వాంటం వ్యాలీ టెక్నాలజీ పార్కు ఏర్పాటుకు చేసుకున్న ఎంఓయూను ర్యాటిఫై చేస్తూ శనివారం ఐటీశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అమరావతిలో క్వాంటం వ్యాలీ టెక్నాలజీ పార్కును అగ్రశ్రేణి ఐటీ సంస్థలు టీసీఎస్, ఎల్ అండ్ టీ, ఐబీఎం కలిసి నిర్మాణం చేపట్టనున్నాయి. క్వాంటం వ్యాలీ టెక్నాలజీ పార్క్ నిర్మాణానికి ఈ మూడు సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఇంతకు ముందు ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా, ఐబీఎం సంస్థ 156 క్యూబిట్ క్వాంటం సిస్టమ్ 2 ను అమరావతిలో ఏర్పాటు చేయనుంది. టీసీఎస్ సంస్థ క్వాంటం కంప్యూటింగ్ సర్వీసులు, సొల్యూషన్స్, పరిశోధన, హైబ్రిడ్ కంప్యూటింగ్ స్ట్రాటజీలు వంటి సేవలను అందించనుంది. ఇక ఎల్ అండ్ టీ సంస్థ క్లయింట్ నెట్‌వర్క్ స్టార్టప్‌ల నిర్వహణ, ఇంజనీరింగ్ స్టార్టప్‌లకు తగిన నైపుణ్య సహాయం అందించనుంది. ఈ ప్రాజెక్టును 2026 జనవరి 1 నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. క్వాంటం వ్యాలీ పార్క్‌తో అమరావతిలో వేలాదిమందికి ఐటీ ఉద్యోగాలు లభించనున్నాయి.

చైతన్యరథం


















# సీఎం ఆదేశించారు.. కలెక్టర్ నెరవేర్చారు..

## -చిన్నారుల చిరు కోరిక తీర్చిన చంద్రబాబు



కాట్రేనికోన (చైతన్య రథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలో పర్యటించారు. సీఎం పర్యటనలో భాగంగా ప్రజావేదిక వద్ద అదే గ్రామానికి చెందిన కొంత మంది చిన్నారులు ముఖ్యమంత్రిని కలిసి క్రికెట్ ఆడుకోవడానికి కిట్ ఇప్పించవలసిందిగా కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిన్నారులను ఆప్యాయంగా పలుకరించి.. వెంటనే జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్‌ను చిన్నారులకు క్రికెట్ కిట్ అందించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ చెయ్యేరు గ్రామ సర్పంచ్ చెల్లి సురేష్ ద్వారా చిన్నారులకు క్రికెట్ కిట్‌ను అందజేశారు. కిట్ అందుకున్న చిన్నారులు సంతోషం వ్యక్తం చేసి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# డీఎస్సీ హాల్ టిక్కెట్లు విడుదల

- వెబ్‌సైట్, వాట్సాప్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
- 16,347 టీచర్ పోస్టుల భర్తీ
- మా నిబద్ధత నిరూపించుకున్నాం
- అభ్యర్థులు అత్యుత్తమ ప్రతిభ చూపించి విజయం సాధించాలి
- శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేష్




అమరావతి (చైతన్యరథం): ఏపీ మెగా డీఎస్సీ-2025 హాల్ టిక్కెట్లను విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శనివారం విడుదల చేశారు. అభ్యరులు cse.ap.gov.in నుండి ఆన్‌లైన్‌లో హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు,95523 00009 నంబర్‌లో WhatsApp సేవ ద్వారాకూడా వాటిని పొందవచ్చు. డీఎస్సీ హాల్ టికెట్ విడుదల సందర్భంగా అభ్యర్థులకు మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. 'మెగా డీఎస్సీ నిర్వహణ పట్ల మా నిబద్ధత నెంవేరింది. డీఎస్సీలో అభ్య ర్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని సక్సెస్ సాధించాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలల్లోని 16,347 టీచర్ పోస్టుల ప్రభుత్వం ఈ నియామకం ద్వారా ప్రభుత్వం భర్తీ చేయనుంది. స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్, శిక్షణ పొందిన గ్రాడ్యుయేట్ టీచర్, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్, ప్రిన్సిపాల్స్ పోస్టులు భర్తీ చేసేందుకు పరీక్ష నిర్వహించనున్నారు. అన్ని పోస్టులకు కలిపి దాదాపు మూడున్నర లక్షల మంది వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. జూన్ 6 నుంచి 30 వరకు సీబీటీ విధానంలో మెగా డీఎస్సీ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీను జూలై 8న విడుదల చేస్తారు. ఫలితాలు జులై చివరి వారంలో వెలువడే అవకాశం ఉంది. రాష్ట్రానికి చెందిన వారితోపాటు ఇతర రాష్ట్రాల అభ్యర్థులు కూడా ఈ పరీక్షకు దరఖాస్తు చేశారు. దీంతో రాష్ట్రంతోపాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశాల్లోనూ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. దరఖాస్తు సమయంలోనే పరీక్ష కేంద్రాలకు సంబంధించి ఐచ్ఛికాలు స్వీకరించారు. ఎక్కువ మందికి వీటి ప్రకారమే పరీక్ష కేంద్రాలను కేటాయించారు.

# పేదల సేవకే ప్రభుత్వం అంకితం

- సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా స్పష్టీకరణ
- లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ



మద్రిపూడి (చైతన్యరథం): తమ ప్రభుత్వం పేదల సేవకు అంకితమై పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా. డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా మద్రిపూడి మండలం చిలంకూరులో శనివారం ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి డోలా పాల్గొన్నారు.లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్లి మంత్రి స్వయంగా పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే పరమావధిగా సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నడుస్తోందన్నారు. ఇందులో భాగంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా మన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధం గా పెద్ద మొత్తంలో సామాజిక భద్రత ఫిం చన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే అన్నారు. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. జూన్ లో తల్లికి వందనం పథకం ప్రారంభిస్తాం. ఇంట్లో ఎంతమంది విద్యా ర్థులు ఉన్నా అందరికీ ఈ పథకం అమలు చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ప్రారంభి స్తాం. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్దే మా ప్రభుత్వ ధ్యేయమని మంత్రి డోలా స్పష్టం చేశారు.

# వెన్నుపోట్లు, గొడ్డలి వేట్లకు పేటెంట్ జగన్‌రెడ్డే!



జగన్ ముఠా జూన్ 4న 'వెన్నుపోటు దినం' పాటించాలని నిర్ణయించింది. తమ దుష్ట లక్షణాలను ఎదుటి వారికి అంటగట్టి.. చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం, చెప్పించడం జగన్ నైజం. నవరత్నాలను నవమోసాలు చేశారు. మద్యనిషేధంపై మాట తప్పి మడమ తిప్పారు. మద్యం ఆదాయాన్ని 25 ఏళ్లు తాకట్టు పెట్టారు. నాసిరకం మద్యం పోసి వేలాది మంది ప్రాణాలు పోగొట్టి.. వారి మాంగల్యాలు మంట కలిపారు. నాసిరకం మద్యం రేట్లు మూడు రేట్లు పెంచి పేదల సంపాదన కొల్లగొట్టారు. అమ్మఒడికి రూ.13,000 ఇచ్చి నాన్న బుడ్డీలో నుంచి రూ.లక్ష కొట్టేశారు. వాహన డ్రైవర్లకు రూ.10,000 ఇచ్చి.. డీజిల్, పెట్రోల్ ధరలు, జరిమానాలు పెంచి లక్ష కొట్టేశారు. మత్స్యకారులకు రూ.10,000 ఇచ్చి జీవో 217 ద్వారా చెరువులు, రిజర్వాయర్లలో చేపలు పట్టుకునే హక్కు రద్దు చేశారు. ఇలా పది ఇచ్చి పేదల వద్ద వంద గుంజుకున్నా రు. సుమారు పది లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూములను జగన్ ముఠా కబ్జా చేసింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి పేదల వెన్ను విరిచారు. ఈ మోసాలను ప్రశ్నించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను 600 మందిని హత్య చేయించారు. వేలాది మందిపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపారు. నా పేదలం టూ కపట ప్రేమ ఒలకబోస్తూ వారిని జగన్ నిరుపేదలుగా దిగజార్చారు. వైసీపీ మేని ఫెస్టో హామీల్లో 85% ఎగనామం పెట్టారు. ఇలా పేదలకు వెన్నుపోటు పొడిచిన మోసకారి జగన్.

## వెన్నుపోట్లు, గొడ్డలివేట్లు జగన్‌కు మాత్రమే సొంతం

జింకా వెంకట నరసయ్య అనే బీసీ పారిశ్రామికవేత్త.. జగన్ తాత రాజారెడ్డికి తన బెరైటీస్ మైన్‌లో కొంత భాగస్వామ్యం కల్పించారు. కృతజ్ఞత లేకుండా దురాశతో రాజారెడ్డి తన యజమాని జింకా వెంకట నరసయ్యనే హత్య చేసి మంగంపేటలో ఉన్న ఆ బెరైటీస్ మైనింగ్‌ను కబ్జా చేశారు.. వెన్నుపోటు ఇలా మొదలైంది. లక్ష కోట్లు దోపిడీకి వేదికగా ఉపయోగపడ్డ కాంగ్రెస్‌కు వెన్నుపోటు పొడిచి వైసీపీ పార్టీని స్థాపించారు. వైసీపీని స్థాపించిన శివకుమార్‌కు వెన్నుపోటు పొడిచి ఆ పార్టీని కబ్జా చేశారు. ఎత్తుకుని పెంచిన చిన్నాన్నను క్రూరంగా గొడ్డలితో నరికి చంపిన హంతకులను కాపాడుతూ రక్త సంబంధానికే వెన్నుపోటు పొడిచారు. తల్లి, తండ్రి మాటను కాలదన్ని చెల్లికి ఆస్తిలో సమ భాగస్వామ్యం ఎగ్గొట్టి కుటుంబవ్యవస్థకే వెన్నుపోటు పొడిచారు. తన వెన్నుపోటు లక్షణా లను చంద్రబాబుకు అంటగట్టి చేసిన దుష్ప్రచారమే వందసార్లు చేస్తున్నారు.

## సూపర్‌సిక్స్ ఎగ్గొట్టారు అనేది అబద్ధం

సూపర్‌సిక్స్ హామీలో భాగంగా 93 లక్షల మందికి ఉచిత గ్యాస్ సరఫరా చేస్తున్నది చంద్రబాబు ప్రభుత్వం. జగన్ పాలనలో గ్యాస్ ధరలు రెట్టింపు చేశారు. తల్లికి వందనం ను ఎందరు బిడ్డలు ఉంటే అందరికీ జూలై నెలలో ఇస్తున్నారు. అమ్మఒడి ఇద్దరు బిడ్డలకు రూ.30,000 ఇస్తామన్న హామీపై మాట తప్పి మడమ తిప్పి రూ.13,000 మాత్రమే ఇచ్చారు జగన్‌రెడ్డి. చంద్రబాబు ప్రభుత్వం ఇద్దరు బిడ్డలకు ఈ జూన్ నెలలో రూ. 30,000 తల్లికి వందనం ఇవ్వబోతున్నారు. ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి మరో హామీని అమలు చేయబోతున్నారు. 20 లక్షల ఉద్యోగా లు...నిరుద్యోగ భృతి హామీ మేరకు 16,347 ఉపాధ్యాయ నియామకాలకు విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. మరో 6,100 పోలీస్ నియామ కాల భర్తీ జరుగుతోంది. పేద విద్యార్థులకు రూ.3,000 భృతి ఇస్తున్నారు. రూ.9 లక్షల కోట్లు పెట్టుబడులు ఆకర్షించారు. వీటి ద్వారా ఆరు లక్షల ఉద్యోగ నియామకాలకు అవకాశాలు సృష్టించా రు. జగన్ పాలనలో ఒక్క డీఎస్సీ కూడా జరపలేదు. గ్రూప్ 1 అవినీతిమయం చేసి మెరిట్ విద్యార్థులకు అన్యాయం చేశారు. నిరుద్యోగ భృతి రద్దు చేశారు. కమీషన్ల కోసం పరిశ్రమలపై దాడి చేసి పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు వెళ్లే స్థితి కల్పించి నిరుద్యోగం పెంచారు. పట్టభద్రులలో నిరుద్యోగం 24 శాతంతో దేశంలో మొదటి స్థానానికి చేరింది. జగన్ పాలనలో రెండు వేల మందికి పైగా నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అన్నదాత సుఖీభవ హామీ ద్వారా రైతుకు చంద్రబాబు రాష్ట్ర నిధుల నుంచి రూ.14,000 ఈ సీజన్‌లోనే ఇవ్వబోతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతు భరోసాకు రాష్ట్ర నిధుల నుంచి ఇచ్చింది కేవలం రూ.7,500 మాత్రమే. 2023-24లో జగన్ పాలనలో ఖరీఫ్, రబీ రెండు సీజన్లలో 41 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా..చంద్రబాబు ప్రభుత్వం ఇప్పటికే 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. ధాన్యం కొన్న మూడు నెలలకు కూడా జగన్ రైతులకు నిధులు జమ చేయలేదు. కూటమి ప్రభుత్వంలో ఇప్పుడు 24 గంటలలోనే నగదు జమ చేయబడుతోం ది. ఆడబిడ్డ నిధి అమలుకు కసరత్తు జరుగుతోంది. జగన్ పాలనలో రూ.10 లక్షల కోట్లు అప్పు చేశారు. దీనికి వడ్డీ, అసలు కలిపి ఏడాదికి రూ.60 వేల కోట్లు చెల్లించాలి. దీనికి అదనంగా రూ.1.40 లక్షల కోట్లు బకాయిలు చెల్లించాలి. రోడ్ల నిర్మాణాలు, గృహ నిర్మాణాలు, సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు పెట్టాలి. అభివృద్ధి సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ ప్రతి హామీ అమలు దిశగా చంద్రబాబు ప్రభుత్వం కృషి చేస్తోంది. జగన్ పాలనలో 85% మేనిఫెస్టో హామీలు అమలు చేయనేలేదు. జగన్ ముఠా కుంభకోణాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే ధర్నాల డ్రామా ఆడుతున్నారు.



- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# పేదల సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో ప్రభుత్వం



- పింఛన్ల పంపిణీలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
- ఆత్మకూరు నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేత

ఆత్మకూరు (చైతన్యరథం): రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం సామాజిక పింఛన్లను పెంచి అందజేస్తూ పేదలను ఆదుకుంటున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామానారాయణ రెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. సంగం మండలం వీర్లగుడిపాడు గ్రామంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పింఛన్లు పంపిణీ చేశారు. అంతకు ముందు స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు మంత్రికి మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. వీర్లగుడిపాడు గ్రామంలో లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి ఆనం.. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ఒకటో తేదీ ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు అందిస్తున్నామన్నారు. పేదల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు. సచివాలయ సిబ్బంది, అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు అందరూ కలిసి లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లను అందజేస్తున్నారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నెలకు రూ.4 వేల రూపాయల చొప్పున సామాజిక పింఛన్లు కచ్చితంగా 1వ తేదీనే పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే. సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం.. వృద్ధులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు, కిడ్నీ ఇతర వ్యాధిగ్రస్తులకు 10వేలు, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ. 15 వేలు చొప్పున పింఛన్లు అందిస్తూ ఆ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. జూన్ 12 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నూతన పింఛన్లను మంజూరు చేస్తున్నాం. రాష్ట్రంలో 74,600 మందికి, నెల్లూరు జిల్లాలో 3,492, ఆత్మకూరు నియోజకవర్గంలో 480 మందికి నూతనంగా పింఛన్లు మంజూరు చేస్తున్నాం. ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లకు సంవత్సరానికి 33,600 కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపార అనుభవం... పరిపాలనా దక్షతతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కొనియాడారు.

# ఆర్థిక ఇబ్బందున్నా ఆగని సంక్షేమం

- దేశంలో ఎక్కడా లేని స్థాయిలో సామాజిక పింఛన్లు
- సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తారు
- పింఛన్ల పంపిణీలో మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో 64 లక్షల మందికి సామాజిక భరోసా పింఛన్లు అందజేసి పేద ప్రజలను ఆదుకుంటున్నామని రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం ఉదయం కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలంలోని తాళ్లపాలెం గ్రామంలోని స్నేహాలయ వృద్ధాశ్రమంలో, మచిలీపట్నం నగరంలోని చిలకలపూడిలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలసి లబ్ధిదారులకు మంత్రి రవీంద్ర ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. తొలుత తాళ్లపాలెం గ్రామంలోని 13వ వార్డులో దివ్యాంగులు వేదాంతం రాజేంద్ర స్వామికి, నత్త దేవ సహాయంకు 6వేల రూపాయలు, అమర్లపూడి నారాయణ, కోక వెంకటలక్ష్మిలకు 4 వేల రూపాయల చొప్పున పింఛన్లు అందజేశారు. అనంతరం మంత్రి నగరంలోని 7వ డివిజన్‌లో దివ్యాంగులు హరికృష్ణ బాబుకు 10 వేల రూపాయలు, దివ్యాంగురాలు ఆర్జా రుత్వికకు 6 వేల రూపాయలు, మంచానికి పరిమితమై తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మన్నేపల్లి అప్పలరాజుకు 15 వేల రూపాయల పింఛన్లను అందజేశారు.

అనంతరం మంత్రి రవీంద్ర మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 2,700 కోట్ల రూపాయలు, సంవత్సరానికి 33వేల కోట్ల రూపాయలను పేద వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పింఛన్ల రూపంలో అందజేస్తున్నదన్నారు. ఈ స్థాయిలో దేశంలో ఎక్కడా పింఛన్లు ఇవ్వడం లేదన్నారు. గతంలో ఉన్న 3 వేల రూపాయల పింఛన్‌ను ఒకేసారి రూ. 1000 పెంచి ప్రస్తుతం రూ.4 వేల రూపాయలు అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఆగిపోయిన 95వేల పింఛన్లను తమ ప్రభుత్వం కొత్తగా వచ్చే జూన్ 12వ తేదీన లబ్ధిదారులకు పంపిణీ చేయనుందన్నారు. అందులో జిల్లాకు 2,800 కొత్త పింఛన్లు మంజూరయ్యాయన్నారు. పింఛను పొందుతూ భర్తలు చనిపోయిన వారి భార్యలకు మరుసటి నెల నుండి పింఛన్లు అందజేస్తున్నామన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వెసులుబాటు కల్పించుకుని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన మేరకు తల్లికి వందనం పథకాన్ని వచ్చే జూన్ మాసంలో అమలు చేస్తామని, ప్రతి కుటుంబంలో చదువుతున్న పిల్లలందరికీ 15వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామన్నారు.అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని కూడా ఆగస్ట్ 15 నుంచి అమలు చేస్తామన్నారు.

ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు లబ్ధిదారులకు ఇంటి వద్దకే వచ్చి పింఛన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని వచ్చే ఆగస్టు 15వ తేదీన ప్రారంభించేందుకు విధివిధానాలు రూపొందిస్తూ, సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఇచ్చిన మాట మేరకు అన్ని హామీలు నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి అండగా నిలుస్తోందన్నారు.

అంతకుమునుపు మంత్రిమంగినపూడి బీచ్‌లో మసులా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. బీచ్‌లో ఏర్పాటు చేస్తున్న 100 అడుగుల జాతీయ పతాకం పునాదిని గమనించి ఉత్సవాల ప్రారంభంలోగానే జెండాను ఏర్పాటు చేయాలన్నారు. అమరావతికి ముఖద్వారంగా బీచ్‌లో ఏర్పాటు చేస్తున్న స్వాగత తోరణం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. మసులా ఉత్సవాలు ప్రారంభం లోగా అన్ని పనులు పూర్తి చేయాలని మంత్రి అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గంగాధరరావు, మెప్మా పీడీ సాయిబాబు, డిఆర్‌డిఎ పీడీ హరిహరనాథ్, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, తహసిల్దార్ హరినాథ్, స్థానిక ప్రముఖ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, బండి రామకృష్ణ, కుంచే దుర్గాప్రసాద్, మోటమర్రి బాబా ప్రసాద్, తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# టీ ఇచ్చి, ఆపై పింఛను అందించి..

- లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించిన హోం మంత్రి అనిత
- లబ్ధిదారుల యోగక్షేమాలు తెలుసుకుంటూ పింఛన్ల పంపిణీ
- సీఎం చంద్రబాబు హామీలన్నీ అమలు చేస్తున్నారని స్పష్టీకరణ



నక్కపల్లి (చైతన్యరథం): ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం చంద్రబాబు ఒక్కొక్కటిగా నేరవేరుస్తున్నారని హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి మండలం ఉద్ధండపురం గ్రామంలో శనివారం హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తరువాత గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. గ్రామస్థులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవలే ఆపరేషన్ చేయించుకున్న టీడీపీ కార్యకర్త ఆవాల నాగేశ్వర రావును పరామర్శించారు. అనంతరం గోవింద్ ఇంటికి వెళ్లిన మంత్రి అనిత.. స్వయంగా టీ కాచి, ఆయన కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా, రెండో విడత ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ ప్రజలు పెట్టిన భిక్షతోనే తాను ప్రజలకు సేవ చేస్తున్నాన్నారు. 1వ తేదీ ఆదివారం సెలవు కావడంతో, ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పాయకరావుపేట పట్టణంలో అన్న క్యాంటీన్‌కి శంకుస్థాపన చేశామని, త్వరలో నక్కపల్లి ప్రభుత్వ హాస్పటల్ వద్ద కూడా అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జూన్ నెల నుంచి తల్లికి వందనం పథకం అమలులోకి వస్తుందని, మహిళలకు ఉచిత బస్సు పథకం ఆగస్టు 15న ప్రారంభం కానుందని చెప్పారు. నియోజకవర్గంలో తాగు, సాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు లక్ష ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టాల్లో ఉన్నా, ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు.

ఉద్ధండపురం జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సీసీ కెమెరాలు, స్టాప్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను హోం మంత్రి అనిత ఆదేశించారు.



# మైనర్ బాలికపై లైంగిక వేధింపులు దారుణం

- నిందితుడికి కఠినశిక్ష పడేలా చేస్తాం
- మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

అమరావతి (చైతన్యరథం): మచిలీపట్నంలో మైనర్ బాలికపై లైంగిక వేధింపులను రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ తీవ్రంగా ఖండించారు. మచిలీపట్నంలో అన్నెంపున్నెం ఎరుగని బాలికపై ఏడు పదుల వయసు గల నరరూప రాక్షసుడు లైంగిక వేధింపులకు పాల్పడటం బాధాకరమని ఒక ప్రకటనలో ఆమె పేర్కొన్నారు.

ఈ ఘటనను ఆంధ్ర రాష్ట్ర మహిళా కమిషన్ ఖండిస్తోంది. పాపం ఆ పసిబిడ్డ ఆ వేదింపులు తాళలేక ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించింది. తల్లిదండ్రుల అప్రమత్తతతో ప్రమాదం నుండి రెప్పపాటులో బయట పడింది. పోక్సో కేసు నమోదు చేసి రోజులు గడుస్తున్నా నిందితుడిని పోలీసులు ఎందుకు అదుపులోకి తీసుకోలేదు? నిందితుడికి తగిన శిక్ష పడేలా చేసి ఆ బాలికకు మహిళా కమిషన్ అండగా నిలిస్తుందని శైలజ స్పష్టం చేశారు.

# పేదల పెన్నిధి సీఎం చంద్రబాబు

## - సామాజిక పింఛన్లతో జీవితాలకు భరోసా - పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత

రొద్దం (చైతన్యరథం): రాష్ట్రంలో ఒక రోజు ముందే పెన్షన్ల పండుగ వచ్చిందని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం నారానాగేపల్లి గ్రామంలో పెన్షన్ల పంపిణీ, దీపం 2 పథకం కింద ఉచిత సిలిండర్ పంపిణీ కార్యక్రమంలో శనివారం మంత్రి సవిత పాల్గొన్నారు. లబ్దిదారుల ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేస్తూ, వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, విడతలవారీగా కాకుండా ఒకేసారి వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల పెన్షన్ రూ.4 వేలకు, దివ్యాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ రూ.3 వేలకు పెన్షన్లు పెంచుతానని చెప్పి...అయిదేళ్ల పాటు విడతలవారీగా ఏడాదికి రూ.250లు చొప్పున పెంచుకుంటూ వెళ్లారన్నారు. సామాజిక పెన్షన్లు ప్రారంభించిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు ప్రస్తుతం నెలకు రూ.4 వేల చొప్పున పెన్షన్లు అందిస్తున్నారన్నారు. అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదల కడుపునింపుతున్నారన్నారు. అక్కా చెల్లెమ్మలకు మేలు కలిగేలా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టాక రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, గత ఐదేళ్లలో అభివృద్ధి శూన్యమని మంత్రి సవిత తెలిపారు. ఒకపక్క సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు కూడా శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. 9 నెలల్లో రొద్దం మండలంలో 11 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, బ్రిడ్జి ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. అదేవిధంగా ఎంజెపి స్కూల్ నిర్మాణం కోసం 17.5 కోట్ల రూపాయల నిధులతో పనులు ప్రారంభించామని తెలిపారు. 50 లక్షల రూపాయల నిధులతో ప్రభుత్వ వైద్యశాలలో ఒక నూతన భవనం ప్రారంభించామని, అదేవిధంగా రైతులకు విద్యుత్ అందించాలని ఉద్దేశంతో 3 కోట్ల 50 లక్షల రూపాయలతో దొడగట్టలో సబ్ స్టేషన్ నిర్మాణం పనులు జరుగుతున్నాయని తెలిపారు. త్వరలో గొరాజు పల్లి వద్ద సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేస్తామన్నారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా 44 గోకులం షెడ్ల నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు.

ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టామని, అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేదల కడుపు



## ప్రజల సామాజిక భద్రత
# ప్రభుత్వ బాధ్యత



- పేదల కళ్లల్లో సంతోషమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ప్రభుత్వ పనితీరు విషయంలో ప్రజల సంతృప్త స్థాయి పెరిగింది
- పింఛన్ల పంపిణీలో మంత్రి కందుల దుర్గేష్

నిడదవోలు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లతో నిరుపేదల జీవితాలకు భరోసా కల్పిస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలోని 4, 8వ వార్డుల్లో పర్యటించిన మంత్రి దుర్గేష్ ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ పనితీరుపై ప్రజల సంతృప్త స్థాయిని అడిగి తెలుసుకున్నారు. సంతృప్త స్థాయి పెరగడానికి ఇచ్చిన హామీలు అమలు చేయడమే కారణమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. జూన్ 1వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా పెన్షన్ల పంపిణీ ప్రక్రియ చేపట్టామన్నారు. ప్రజల సామాజిక భద్రత కూటమి ప్రభుత్వ బాధ్యత అన్నారు.

సకాలంలో అందిస్తున్న వివిధ రకాల పెన్షన్లు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయన్నారు. గత ప్రభుత్వం చాలీచాలని పెన్షన్లు అందిస్తే సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో అవ్వాతాతలకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15,000 అందిస్తూ భరోసా కల్పిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రూ.2000 పెన్షన్‌ను రూ.3000 చేయడానికి 5 ఏళ్ల సమయం తీసుకుంటే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్‌ను రూ.4000కు పెంచి ఇంటి వద్దనే అందిస్తున్నామన్నారు.

గత ప్రభుత్వం ఖజానాను పూర్తిగా ఖాళీ చేసి వెళ్లిందని, ప్రస్తుతం ఆర్థిక సంక్షోభం ఉన్నా కూడా లెక్కచేయకుండా పేద ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ -6 హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పాఠశాలలు తెరిచే నాటికి తల్లికి వందనం, ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని అమలు చేస్తామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.

## ఆర్థిక ఇబ్బందులున్నా
# హామీలన్నీ అమలు

- ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి
- పింఛన్ల పంపిణీలో మంత్రి కొలుసు పార్థసారథి



ఆగిరపల్లి (చైతన్యరథం): రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తోందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు గృహ నిర్మాణం శాఖామంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఏలూరు జిల్లా ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గంలోని మండల కేంద్రం అగిరిపల్లిలో శనివారం సచివాలయ సిబ్బంది చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి కొలుసు పార్థసారథి పరిశీలించి స్వయంగా కొందరు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ సొమ్ము అందజేశారు. ఇంటింటికి వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట తప్పకుండా పెన్షన్‌ను పెంచి అందచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 65 లక్షల మందికి ప్రతీ నెల 2, 712 కోట్ల రూపాయలను ఎన్టీఆర్ భరోసా పెన్షన్లుగా అందిస్తున్నామని చెప్పారు. పెన్షన్ మొత్తాన్ని 2 వేల నుండి 3 వేల రూపాయలకు పెంచడానికి గత ప్రభుత్వానికి 5 సంవత్సరాల సమయం పడితే తాము అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మొత్తాన్ని 3 వేల నుండి ఒకే విడతలో 4 వేల రూపాయలకు పెంచామన్నారు. ప్రతీ నెల మొదటి తేదీనే మొత్తం లబ్ధిదారులందరికీ ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందిస్తున్నామన్నారు. ఆ సమయంలో ఇంట్లో లేని వారికి మరుసటి రోజు పెన్షన్ అందిస్తున్నామన్నారు. ఆగిరపల్లి మండలంలో 9,425 మందికి గాను రూ.4,12,9,950 కోట్ల మేర పెన్షన్ అందిస్తున్నామన్నారు. 1 తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందే 31వ తేదీన పెన్షన్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి చారిత్రాత్మక విజయాన్ని అందించారని, ఆ విజయాన్ని బాధ్యతగా భావించి ప్రజల ఆకాంక్షల మేరకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచేసినప్పటికీ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తున్న ప్రభుత్వం తమది అన్నారు. రానున్న 5 సంవత్సరాల్లో చింతలపూడి ప్రాజెక్టు పనులు పూర్తి చేసి నియోజకవర్గ ప్రజల తాగు, సాగు నీటి సమస్యను తీరుస్తామని హామీ ఇచ్చారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ రానున్న 5 ఏళ్లలో పక్కా ఇళ్లు కట్టించే భాద్యత కూటమి ప్రభుత్వానిదని భరోసా ఇచ్చారు. పేదవాడికి ఏ సమస్య వచ్చినా నేరుగా తన దగ్గరకు వచ్చి పని చేయించుకోవచ్చని, మధ్య దళారీలకు తావులేదని స్పష్టం చేశారు. భూ సమస్యలపై చాలా మంది ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. వీటి కోసం జాయింట్ కలెక్టర్, ఆర్డీఓలతో ప్రత్యేక వేదిక ఏర్పాటుచేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆగిరపల్లి మండలంలో డ్రైనేజ్, రోడ్ల సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని మంత్రి చెప్పారు. మంత్రి వెంట మండల అభివృద్ధి అధికారి, ఇతర ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఇకపై నెలలో 15 రోజులపాటు...

# రేషన్ డిపోల్లో సరుకుల పంపిణీ



- ఉదయం, సాయంత్రం రెండు పూటలా అందుబాటులో
- కొత్త విధానంతో అక్రమాలకు అడ్డుకట్ట
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

అమరావతి (చైతన్యరథం): జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారా పేదలకు నిత్యావసర సరుకులు అందజేసే విధానం అమల్లోకి వస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. ఇక నుంచీ ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15 వరకు రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో చౌకధరల దుకాణాలు ప్రజలకు అందు బాటులో ఉంటాయన్నారు. ఉదయం 8 గం.ల నుంచి 12 గం.ల వరకు అలాగే సాయంత్రం 4గం. ల నుండి 8 గం.ల వరకు రేషన్ డీలర్లు.. కార్డుదారులకు సరుకులు అందిస్తారన్నారు.

గత ప్రభుత్వం చౌక ధరల దుకాణాలు మూసేసి, ఇంటింటికి సరుకులు అందిస్తాం అని ఆర్భాటం చేసి ఆచరణలో విఫలమయిందన్నారు. రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేసి, ఇంటింటికీ వెళ్లి ఇవ్వకుండా నెలలో 1-2 రోజులు మాత్రమే కూడళ్లలో వాహనం నిలిపి అక్కడికే వచ్చి సరుకులు తీసుకోమనడంతో ఎంతోమంది పేదలకు సరుకులు అందక ఇబ్బందులుపడ్డారు. ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని, చిరుద్యోగాలకి సెలవు పెట్టుకోవాల్సి వచ్చేది. అంతే కాకుండా రేషన్ బియ్యం, సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపింది. వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని కాకినాడ, విశాఖ పోర్టుల్లో పట్టుకుంది. వీటిని అరికట్టేందుకు, ఇకపై కార్డుదారులకు రేషన్ డిపోల్లోనే డీలర్ల ఆధ్వర్యంలో సరుకులు పంపిణీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. అంతేకాకుండా దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించింది. ఈ సదుపాయాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జనరంజకంగా అమలవుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ ఆకాంక్షించారు.

### పది రోజుల్లోనే లక్ష్యసాధనలో

# సగం దాటిన యోగాంధ్ర

### - కోటి మందికి పైగా పేర్లు నమోదు



అమరావతి (చైతన్యరథం): యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములయ్యేందుకు నమోదు చేసుకునే వారి సంఖ్య పది రోజుల్లోనే లక్ష్యసాధనలో సగానికి పైగా దాటింది. ఈ కార్యక్రమంలో 2 కోట్ల మందిని భాగస్వాములను చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా శుక్రవారం నాటికే ఇందులో పాల్గొనేందుకు సుముఖత వ్యక్తం చేస్తూ కోటిమందికి పైగా తమ పేర్లను నమోదు చేసుకున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 నాటికి 2 కోట్ల లక్ష్యాన్ని చేరుకుంటామని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రారంభించిన 'యోగాంధ్ర' ప్రచార కార్యక్రమానికి ప్రజల నుండి రోజురోజుకూ పెరుగుతున్న స్పందనతో మొదటి 10 రోజుల్లో కోటి మందికి పైగా యోగా ఔత్సాహికులు పాల్గొనడానికి తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ప్రభుత్వం నెల రోజుల పాటు నిర్వహించే యోగాంధ్రలో 2 కోట్ల రిజిస్ట్రేషన్ల లక్ష్యానికి గాను, శు క్రవారం రాత్రికి సగం మార్కును దాటి 1,13,47,935 మంది స్వచ్ఛందంగా నమోదు చేసుకున్నారని వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, యోగాంధ్ర రాష్ట్ర నోడల్ అధికారి ఎంటీ కృష్ణబాబు శుక్రవారం రాత్రి మంత్రుల కమిటీకి నివేదించారు.

మే 21 నుండి మే 30 వరకు మొదటి 10 రోజులకు 69,92,478 నమోదు చేసుకోవాలని లక్ష్యాన్ని నిర్ణయించుకోగా, వాస్తవ రిజిస్ట్రేషన్లు 162 శాతం మేర పూర్తయ్యాయని కృష్ణబాబు నివేదించారు. ఈ కాలంలో మాస్టర్ ట్రైనర్ల నమోదు 408 శాతం కాగా, శిక్షకుల నమోదు 113 శాతం మేర జరిగిందని తెలిపారు. జిల్లా స్థాయిలో అధికారిక యంత్రాంగం కృషితో పాటు యోగాపై ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తి, ఉత్సాహభరితమైన ప్రతిస్పందన ద్వారా ఇది సాధ్యమైందన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముందు రాష్ట్రవ్యాప్తంగా యోగా అవ గాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొన సాగిస్తున్నారు. జూన్ 21న విశాఖ పట్నంలోని ఆర్కె బీచ్ నుండి భీమిలి బీచ్ వరకు జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రదర్శనలో భారీయెత్తున ప్రజలు భాగస్వాములవుతా రని భావిస్తున్నట్లు ఆయన వివరించారు. విశాఖపట్నంలో నిర్వహిం చనున్న ఈ ప్రధాన కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిధిగా హాజరవుతారని ఆయన తెలిపారు.

# తెలుగుజాతి స్ఫూర్తి, కీర్తి ఎన్టీఆర్





- కొనియాడిన మంత్రి దుర్గేష్
- ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్‌కు ఎన్టీఆర్ స్మారక పురస్కారం ప్రదానం
- ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం

విజయవాడ (చైతన్యరథం): భారతీయ చిత్ర పరిశ్రమకు విశిష్ట సేవలు అందించిన మహానటులు, తెలుగుజాతి స్ఫూర్తి, కీర్తి ఎన్టీఆర్ అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. శనివారం సాయంత్రం విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్థ కాలేజీ ఆడిటోరియంలో ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహించిన "పద్మశ్రీ డా. ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు" కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన కళాకారులకు ఎన్టీఆర్ స్మారక పురస్కారాలు ప్రదానం చేశారు. సినిమా రంగంలో ఆల్‌రౌండర్ గా పేరొంది నటకిరీటిగా ప్రేక్షకులచే మన్ననలు పొంది 48 ఏళ్ల సినీ ప్రయాణం పూర్తి చేసుకున్న రాజేంద్రప్రసాద్‌కు ఎన్టీఆర్ స్మారక పురస్కారం అవార్డు అందజేయడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా పురస్కారాలు పొందిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. కార్యక్రమం అద్భుతంగా నిర్వహించినందుకు ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షుడు కొల్లూరిని మంత్రి దుర్గేష్ ప్రశంసించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఎన్టీఆర్ కళా, సాంస్కృతిక రంగాలకు చేసిన సేవను, రాజకీయంగా ఎదిగిన తీరును, రాజకీయ చతురతను, ప్రజా సంక్షేమం కోసం తీసుకువచ్చిన పథకాలను, ప్రపంచవ్యాప్తంగా గడించిన ఖ్యాతిని వర్ణించారు. మారుమూల ప్రాంతాల కళాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించిన మహావ్యక్తి మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన కేవలం సినిమా రంగానికే పరిమితం కాకుండా రాజకీయాల్లో అద్వితీయంగా వెలుగొంది సమాజం కోసం పాటుపడ్డ మహా మనిషి అని కీర్తించారు.

ఎన్టీఆర్ జయంతి ఉత్సవాల సందర్భంగా మహానాడు అనంతరం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. తెలుగు చిత్రసీమలో కామెడీ హీరో అనే పదాన్ని తీసుకొచ్చిన వ్యక్తి రాజేంద్రప్రసాద్ అని, అతను సంపూర్ణ నటుడని ప్రశంసించారు. ముత్యమంతా ముగ్గు, ఆ నలుగురు, ఆహా నాపెళ్లంట, రాంబంటు, చెట్టుకింద ప్లీడర్, తదితర చిత్రాల్లో రాజేంద్రప్రసాద్ అద్భుతమైన పాత్రలను పోషించారని గుర్తుచేశారు. నట విశ్వరూపం చూపించగల నటుడు రాజేంద్రప్రసాద్ అని కొనియాడారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహరావు సైతం తనకు ఇష్టమైన నటుడు రాజేంద్రప్రసాద్ అన్నారంటే ఆయన నటనను ఎంత పొగిడినా తక్కువే అవుతుందన్నారు. నటనకు పరిపూర్ణతను సిద్ధింప చేసిన గొప్ప నటుడు రాజేంద్రప్రసాద్ అన్నారు ఎన్టీఆర్ స్మారక అవార్డును రాజేంద్రప్రసాద్ కు ఇవ్వడం కళామతల్లికి అందిస్తున్న గౌరవంగా భావిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అద్భుత పాత్రలు పోషించాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు.

కుటుంబ బంధాల విలువలను, బాంధవ్యాలను, మృగ్యమైపోతున్న అనుబంధాల గురించి సమాజానికి తెలిపేలా తెరకెక్కించిన షష్టిపూర్తి సినిమాను ప్రతి ఒక్కరూ చూడాలని కోరారు. నిడదవోలు నియోజకవర్గానికి చెందిన సూర్యకాంతంకు ఎన్టీఆర్ స్మారక పురస్కారం లభించడంపై మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా ప్రశంసించి అభినందించారు.

జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమంలో అవనిగడ్డ ఎమ్మెల్యే డా. మండలి బుద్ధ ప్రసాద్, విజయవాడ ఈస్ట్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపల్ సిరివరపు పద్మజ, వి.జి.ఆర్. డయాబెటిక్ స్పెషాలిటీస్ హాస్పిటల్ ఎండీ కె.వేణుగోపాల్ రెడ్డి, ప్రముఖ వైద్యులు సిహెచ్ మనోజ్ కుమార్, ప్రముఖ అధ్యాత్మికవేత్త మాగంటి కుమారమ్మ, సన్మానకర్త నూకాల సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.



# ఏపీకి కొత్త ఆశాజ్యోతి!



సీఎం చంద్రబాబు నాయుడి కుమారుడిగా మాత్రమే కాదు, తనదైన శైలిలో నాయకత్వాన్ని సమర్థవంతుడిగా నారా లోకేష్ రుజువు చేసుకొన్నారు. నారా లోకేష్ సంచలన యువతరంగం. ఎన్టీఆర్ వారసత్వాన్ని నిలబెట్టగలడన్న నమ్మకాన్ని కలిగించడమే కాకుండా, ఆధునిక ప్రపంచంలో సాంకేతికతను ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు తండ్రి పంథాలోనే తండ్రికి తగ్గ తనయుడిగా లోకేష్ రుజువు చేసుకొన్నారు. యువశక్తి, టెక్నాలజీపై పట్టు, పరిపాలనలో ప్రగతిశీలత.. ఇవన్నీ ఆయనను రాష్ట్రానికి నూతన తరహా నాయకుడిగా ఉద్భవించే అవకాశం దృఢంగా కనిపిస్తుంది. ఆయన నాయకత్వం ఆంధ్రప్రదేశ్‌కు ఒక శ్రేష్ఠమైన ప్రత్యామ్నాయం కూడా. లోకేష్ ఒక ఆధునిక, విశ్లేషణాత్మక, యువత- ప్రేరేపిత నాయకుడు. సాంకేతికతతో పరిపాలనలో పారదర్శకతను తీసుకురావడంలో ఆయన చూపిస్తున్న ప్రతిభ విశేషమైనది. భవిష్యత్‌లో రాష్ట్రాభివృద్ధికి కీలకమైన మార్గదర్శకుడిగా ఎదిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. లోకేష్ రాజకీయాల్లోకి సున్నితంగా ప్రవేశించి పవర్‌ఫుల్ నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రత్యేకంగా యువతకు ప్రోత్సాహమిచ్చే కార్యక్రమాలు తీసుకురావడంలో ఆయన ముందున్నారు. టెక్నాలజీతో అభివృద్ధి, యువతతో పాలన అన్న భావనను ఆచరణలోకి తీసుకువస్తున్న యువ నాయకుడు. భవిష్యత్ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించ బోతున్నారని అనేకమంది విశ్లేషకులు భావిస్తున్నారు. యువతకు మార్గదర్శి, పాలనలో నూతన దృక్కోణం, నూతన ఆలోచనలు-పరిపక్వత, సాంకేతిక సామర్థ్యం, వ్యవస్థాపక అనుభవం లోకేష్‌ను భవిష్యత్తు ముఖ్యమంత్రి అభ్యర్థిగా చూస్తున్నారు ప్రజలు కూడా. లోకేష్ తన విద్యాభ్యాసాన్ని అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో పూర్తిచేసారు. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందిన ఆయనకు ఆర్థిక, వ్యూహాత్మక, టెక్నాలజీ రంగాల్లో విశేష అవగాహన ఏర్పడింది. టెక్నాలజీని, అభివృద్ధినీ కలపగల నూతనతరహా నాయకత్వం ఆయనలో ఉన్నది. ఆ ప్రపంచస్థాయి విద్యావ్యవస్థ అనుభవం ఆయన నిర్ణయాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. తాను విదేశాల్లో విద్యనభ్యసించి, అంతర్జాతీయ వ్యాపార మేనేజ్‌మెంట్ రంగంలో అనుభవాన్ని పొంది ప్రపంచస్థాయిలో వ్యూహాత్మక ఆలోచనలతో పనిచేయగల సామర్థ్యం ఉన్న లోకేష్ వివిధ భాషల్లో, ముఖ్యంగా ఆంగ్లంలో ప్రసంగించడంలో మంచి నైపుణ్యం కలిగి ఉన్నారు. ఇది దేశ విదేశాల్లో పార్టీ ప్రతిష్టను పెంచడానికి ఉపయోగపడుతుంది. లోకేష్ మొదట పార్టీకి కార్యకర్తలతో సంబంధాలను బలోపేతం చేసుకొన్నారు. తాను ఐటీరంగంలో ఉన్న అనుభవాన్ని ఉపయోగించి పార్టీకి, ప్రభుత్వానికి ఆధునిక టెక్నాలజీని ప్రవేశపెట్టారు. పార్టీలో కేడర్ డేటాబేస్, డిజిటల్ క్యాంపెయిన్‌వంటి విధానాలు అమలుచేసి డిజిటల్ ప్రచార పద్ధతులను పరిచయం చేశారు. 2017నుంచి 2019 వరకు లోకేష్ ఐటీ - పంచాయితీ రాజ్ మంత్రిగా పనిచేయడంతో ఆయనకు ప్రజాపాలనలో అనుభం సంపాదించారు. గ్రామీణాభివృద్ధి, ఫైబర్ గ్రిడ్‌వంటి పథకాలను విజయవంతంగా అమలు చేశారు. పాలనలో స్పష్టత, గణాంకాల ఆధారిత నిర్ణయాలు తీసుకోవడం రాష్ట్రమంతటా ప్రశంసలు పొందాయి.

2023లో ప్రారంభించిన యువగళం పాదయాత్ర ద్వారా లోకేష్ అనేక గ్రామాలు, పట్టణాల్లో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని ప్రజలకు దగ్గరయ్యారు. యువతతో ఆత్మీయంగా మమేకమయ్యే నాయకుడిగా తనను తాను స్థిరపర్చుకున్నారు. వ్యక్తిగత గుణాలు, సౌమ్యత్వం, స్థిరత్వం, ప్రగతిశీల దృక్పథం, లోకేష్ మాట్లాడే శైలిలో స్పష్టత చక్కగా ఉండడం అతని ప్రత్యేకత. తీవ్ర విమర్శలు చేసినా సమన్వయంతో స్పందించగల సామర్థ్యం ఆయనలో ఉంది. మీడియాతో సంభాషించేటప్పుడు కూడా ఆర్థిక మరియు రాజకీయ అంశాలను డేటా ఆధారంగా వివరించగల నైపుణ్యం ఆయన ప్రత్యేకత. లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడానికి జగన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా తగ్గేదే లేదంటూ పట్టువదలని విక్రమార్కుడిలా లోకేష్ ముందుకు సాగిన తీరు టీడీపీ కేడర్‌లో నూతనోత్సాహాన్ని నింపింది. లోకేశ్ తన పోరాట పటిమ ద్వారా తన నాయకత్వ లక్షణాలపై ఉన్న అపోహలను తొలగించుకొన్నారు. లోకేష్‌ని జగన్ ముఠా ఎంత అవహేళన చేశారో ప్రజలు చూసారు. ఆ అవమానాలనే సవాళ్లుగా స్వీకరించిన లోకేశ్, సుదీర్ఘ పాదయాత్ర చేపట్టడం ద్వారా ఒక మెచ్యూర్డ్ నాయకుడిగా పార్టీశ్రేణుల నుంచి, ప్రజలనుంచి ప్రశంసలు అందుకున్నారు. తన నాయకత్వంపై పార్టీ శ్రేణుల్లో నమ్మకం కలిగించారు. ప్రజలు ప్రజా నాయకుడుగా గుర్తించి అక్కున చేర్చుకొన్నారు. తనను తాను ప్రజల ముందు ఆవిష్కరించుకున్నారు. చంద్రబాబు తర్వాత పరిస్థితి ఏమిటి? అని అనుకునేవారికి నేడు లోకేశ్ రూపంలో ఆంధ్రప్రదేశ్‌కి ఆశాకిరణం లభించింది. తన నాయకత్వంపై పార్టీ శ్రేణుల్లో నమ్మకం కలిగించారు. నేడు లోకేశ్ పరిణితి చెందిన నాయకుడిగా గుర్తింపు పొందగలిగారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్టు వలన తెలుగుదేశం పార్టీలో ఏర్పడిన అతిపెద్ద సంక్షోభ సమయంలో అన్ని తానై నిలిచి బలమైన నాయకత్వం ఇవ్వగల భవిష్యత్ నేతగా పార్టీ శ్రేణులకు భరోసా కల్పించారు లోకేష్. చంద్రబాబును అక్రమ కేసులతో అరెస్టు చేసిన విధానాన్ని, రాజ్యాంగ హక్కుల హననాన్ని జాతీయ మీడియాకు వివరించిన తీరు ప్రముఖ జర్నలిస్టుల ప్రశ్నలకు నిజాయతీగా, నిక్కచ్చిగా ఇచ్చిన సమాధానాలతో జరిగిన అన్యాయాన్ని జాతీయంగా, అంతర్జాతీయంగా ప్రచారం చేయడంలో నిస్సందేహంగా లోకేష్ కృతకృత్యులయ్యారు. ఢిల్లీలో వివిధ పార్టీల నాయకులను కలసి జరిగిన అన్యాయాన్ని వివరించి చంద్రబాబుకు అనుకూలంగా వారి మద్దతు సాధించారు. పార్టీ సంక్షోభ సమయంలో అవిశ్రాంత కృషిచేసి లోకేష్ ప్రతిభను బహిర్గతం చేయడమే కాక, సుదీర్ఘకాలం పార్టీకి నాయకత్వం వహించగల సమర్థ భవిష్యత్ నేతను పరిచయం చేసింది. చంద్రబాబును అరెస్టు చేస్తే టీడీపీ శ్రేణులు నైతిక స్థయిర్యం దెబ్బతినడం ద్వారా తానూ, పార్టీ లాభపడొచ్చని జగన్ చేసిన కుట్రను లోకేష్ దృఢ నాయకత్వం పటాపంచలు చేసింది. ఆత్మ సంకల్పంతో లోకేష్ ప్రబలశక్తిగా ఎదిగారు. లోకేష్ ఒక పరిపక్వత కలిగిన, కష్టాన్ని ఓర్చుకోగలిగిన శక్తీ, సమర్థత కలిగిన నాయకుడిగా తనను తాను కార్యసాధకుడిగా నిరూపించుకొన్నారు.

మహా నటుడు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం నాటి కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చింది. ఎన్టీఆర్ ఊరూ వాడా తిరిగి ప్రతి ఓటరు గుండె తట్టారు. ఆయన అఖండ విజయాన్ని సొంతం చేసుకుని చరిత్ర సృష్టించారు. అధికారంలోకి వచ్చి ఎవరూ ఊహించని విధంగా సంక్షేమ కార్యక్రమాల్ని అమలుచేసి చూపించారు. అదీ ఆయన క్రెడిబిలిటీ. తర్వాత రంగ ప్రవేశం చేసిన చంద్రబాబు నాయుడు కూడా మొదట ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. ఆనాటి పరిణామాల నేపథ్యంలో ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. ఇటు ప్రభుత్వాన్ని, అటు పార్టీని జనాభిప్రాయానికి అను గుణంగా నడిపించారు. కాలానుగుణంగా ఆయన తన విజన్‌తో రూపొందించిన అనేక అభివృద్ధి కార్య క్రమాలను అమలు చేసి ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందారు. రాజకీయంగా ఎన్నో ఆటుపోట్లకు గురైనా నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఎన్నికై తన సత్తాను మరోసారి రుజువు చేశారు. ఇప్పుడు తెలుగుదేశంలో మూడోతరం నాయకత్వం తెరపైకి వచ్చింది. నారా లోకేష్ సంచలన యువ తరంగం. ఎన్టీఆర్ వారసత్వా న్ని నిలబెట్టగలడన్న నమ్మకాన్ని కలిగించడమే కాకుండా, ఆధునిక ప్రపంచంలో సాంకేతికతను ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు తండ్రి పంథా లోనే తండ్రికి తగ్గ తనయుడిగా లోకేష్ రుజువు చేసుకొన్నారు. వాట్సాప్ ద్వారా సమస్యల్ని ఎలా పరిష్కరించుకోవచ్చో చేసి చూపించి ప్రపంచంలోనే అలా చేసిన తొలినేతగా గుర్తింపు పొందారు. ఐటీని కేవలం ఉద్యోగాలకే కాదని, రోజూవారీ జీవితాలను ఎలా మారుస్తుందో కూడా తన వాట్సాప్ ప్రయోగం ద్వారా నిరూపించి తండ్రిని మించిన తనయుడిగా గుర్తింపు పొందారు. నేడు ప్రతి ఒక్కరి చేతిలోని స్మార్ట్ ఫోన్ నిత్య జీవితం లో భాగమైంది. ఆయన దాన్నే అస్త్రంగా ప్రయోగించి తన సత్తాఏంటో తెలియజెప్పా రు. వారసత్వం అంటే అధికారపీఠం కాదని, సామా న్యుడి సంక్షేమాభి వృద్ధిని నిరంతర అధ్యయనంతో పెంపొందించడమేనని కొత్త నిర్వచనం ఇస్తున్నారు లోకేష్.

43 మూడేళ్ళలో చరిత్రను తిరగరాసిన తెలుగుదేశం పార్టీ మరో నలభయ్యేళ్లపాటు తిరుగులేదనే ఆరు శాసనాల డిక్లరేషన్‌తో ప్రజల ముందుకువచ్చింది. కడపలో జరిగిన టీడీపీ మహానాడు అత్యంత ప్రాధాన్యతను సంతరించు కున్నది. కార్యకర్తే అధినేత, యువగళం, సామాజిక న్యాయం-పేదల ప్రగతి, స్త్రీశక్తి, అన్నదాతకు అండ గా, తెలుగుజాతి-విశ్వఖ్యాతి అనే ఆరు శాసనాలు మార్గదర్శక సూత్రాలంటూ చేసిన కీలక తీర్మానం అద్భుతమైనది. పాతతరం విలువలు, కొత్తతరం ఆలోచనలే 6 శాసనాలు. ఎన్టీఆర్‌ది సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదమైతే.. ఆ మూల సిద్ధాంతం స్ఫూర్తితో మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో, పాలనా విధానాల్లో నూతన త్వం కోసం 6 శాసనాలను మహానాడు సభలో చర్చించారు. నా తెలుగు కుటుంబం పేరుతో 6 శాసనాలతో తెలుగు జాతిని ప్రపంచంలో నంబర్ 1 చేయాలని నిర్ణయించారు. రాజకీయ, పాలనా అంశా ల్లో స్టేట్ ఫస్ట్, పార్టీ విషయంలో కార్యకర్తే ఫస్ట్. కార్యకర్తే అధినేత. అది జరగాలంటే లోకేశ్ ప్రతిపా దించిన 6 శాసనాల్లో కార్యకర్తే అధినేత అనేది చాలా కీలకం. యువశక్తికి ప్రాధాన్యమిస్తూ, యువగళం దశదిశలా మార్మోగేలా చేయాలని వారి ద్వారానే భవిష్యత్‌లో మంచి సమాజాన్ని నిర్మించాలని, నాలెడ్జ్, టెక్నాలజీ, డాటాతో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కలిగిన యువత ప్రపంచ విజయాలను సాధించాలని నూతన విధానానికి శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్ ఏ ఆశయాల కోసం పార్టీని స్థాపించారో వాటిని సాకారం చేసేందుకు పునరంకితం కావాల్సిన బాధ్యత తెలుగు తమ్ముళ్ళకు వుంది అంటున్నారు లోకేష్. ఆయన ఇప్పుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కీలకంగా వ్యవహరిస్తు న్నారు. పరిపాలన, పార్టీ వ్యవహారాల్లో తనదైన ముద్రను వేసుకున్నారు. దీంతో పాటు కార్యకర్తలు, నేతలకు నిత్యం అందుబాటులో ఉంటున్నారు. పార్టీ సంబంధిత కార్యక్రమాల్లో ముఖ్య పాత్రను పోషిస్తున్నారు. నేతలతో భేటీ అవుతూ, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేస్తున్నారు. ముఖ్య పార్టీలో యువతరానికి ప్రోత్సాహం ఇస్తున్నారు. దీంతో ఆయన ఇమేజ్ మరింత పెరిగింది. ఇంకోవైపు జాతీయ వ్యవహారాల్లో సైతం లోకేష్ చురుకుగా పాల్గొంటున్నారు. మంత్రిగా లోకేష్ సమర్థవంతంగా పనిచేస్తున్నారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువస్తున్నారు. మంత్రిగా ఆయన నేతృత్వంలో ఇప్పటి వరకూ 91 ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటుకు ముందుకొచ్చాయి. 91వేల 839 కోట్ల పెట్టుబడులు, ఒక లక్షా 41వేల 407 ఉద్యోగాలు ఇచ్చేందుకు ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు సిద్ధమయ్యాయి. రాబోయే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా నారా లోకేష్ కృషి చేస్తున్నారు. రాష్ట్రానికి రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో భారీ ప్రాజెక్టులను నారా లోకేష్ తెచ్చారు. వేల కోట్ల పెట్టుబడులను ఈ రంగంలో ఆయన సాధించి ప్రజల్లో మంచి గుర్తింపును సాధించారు.

తెలుగుదేశం పార్టీ యువనాయకుడిగా, ఆధునిక పాలనకు మార్గదర్శకుడిగా, సాంకేతిక ఆధారిత అభివృద్ధికి ప్రతీకగా ఎదిగారు లోకేష్. ఆయన నాయకత్వ లక్షణాలు, ప్రజలతో నేరుగా సంబంధం, పాదయాత్ర ద్వారా పార్టీ పునర్జీవానికి బలమైన పునాది వేశారు. ప్రపంచ ఆర్థిక వేదిక డబ్ల్యుఈఎఫ్ యొక్క గ్లోబల్ ఫ్యూచర్ కౌన్సిల్ నెట్‌వర్క్‌కు భారత దేశంనుండి ఏకైక రాజకీయ నాయకుడిగా ఎంపికయ్యారు. సంక్లిష్టతను, సంక్షోభాన్ని సవాలుగా స్వీకరించారు. సవాళ్ళలోనించి, ప్రతిభను ప్రజ్వలనం చేశారు. కొత్త ఆలోచనలు చేశారు. వాటిని ఆచరించారు. ఎప్పటికప్పుడు తమను తాము సమీక్షించుకున్నారు. సంస్కరించుకున్నారు. వైఫల్యాలను దాటారు. ఐటీ, విద్యాశాఖ మంత్రిగా తనదైన ముద్రవేస్తున్న నారా లోకేష్‌కు పార్టీలో కొత్తగా వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని మహానాడులో నాయకులు అందరు ప్రతిపాదించారు. భవిష్యత్‌లో రాష్ట్ర అభివృద్ధికి ఒక కీలకమైన మార్గదర్శకుడిగా ఎదిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న నారా లోకేష్‌కి సమర్థవంతమైన పదవి ఇవ్వడం సముచితమని నాయకులు, కార్యకర్తలు కోరుకొంటున్నారు.

- నీరుకొండ ప్రసాద్

# ఇచ్చిన హామీ మేరకు పక్కా ప్రణాళికతో పింఛన్లు పంపిణీ

**● గాజువాకలో ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన పల్లా శ్రీనివాసరావు**



గాజువాక (చైతన్యరథం): దేశంలోకెల్లా అధిక మొత్తంలో సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేస్తున్న రాష్ట్రం ఏపీ ఒక్కటేనని టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. శనివారం గాజువాకలోని 71వ వార్డులో గడపగడపకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. పింఛన్ల నగదు సక్రమంగా జరుగుతుందా? లేదా? అని లబ్దిదారులను ఆరా తీశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందుగానే సామాజిక పింఛన్లు అందజేస్తుందని అన్నారు. సూపర్ సిక్స్ హామీలో భాగంగా ఈ నెలలో తల్లికి వందనం. మరియు రైతు భరోసా అందజేస్తామని అన్నారు. ఆదాయం సమకూర్చుకోలేని వివిధ వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, వారికి క్రమం తప్పకుండా ప్రతినెలా 1వ తేదీ, ఆరోజు సెలవు రోజు ఉంటే ఒకరోజు ముందే పింఛన్ల నగదు ఇచ్చేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గడిచిన 11 నెలలుగా ఎలాంటి ఆటంకం లేకుండా పక్కా ప్రణాళిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. దేశంలో పింఛన్ల కోసం వేల కోట్లు కేటాయిస్తున్నది ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమేనని, పేదల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని చెప్పారు. పేదలకు రోజువారీ ఖర్చులకు పింఛన్ల నగదు ఎంతగానో ఉపయోగపడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందిస్తున్నామని పేర్కొన్నారు.

# పేదల ముఖంలో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యం



**● లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి గుమ్మిడి**

సాలూరు (చైతన్యరథం): ఒక్కరోజులో 97 శాతం పింఛన్ల పంపిణీ సంతృప్తిని ఇచ్చిందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. పట్టణంలో 1,4,5వ వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ... ప్రతినెలా 1వ తేదీనే ఇంటి వద్ద రూ.2,737కోట్లతో 64 లక్షల మందికి పెంచిన పింఛన్ల పంపిణీ ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క రోజులో రికార్డు స్థాయిలో 97.54 శాతం పింఛన్లు అందించామన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, ఇతర లబ్ధిదారుల ఆర్థిక భద్రత మా బాధ్యత అని అన్నారు. పెరిగిన పింఛను ఆ పేదల జీవితాలకు భరోసా కల్పిస్తుందన్నారు. లబ్ధిదారులు పింఛన్లు ముందుగానే పొందినందుకు ఆనందం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం లక్ష్యం పేదల ముఖంలో ఆనందం చూడటమేనని, దేశంలోనే ఎక్కడా లేని విధంగా రూ.4000 పింఛన్లు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటికీ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయిన ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులకు అందరికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చేందుకు అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.


# టీ పెట్టించి పెన్షన్ అందజేసిన మంత్రి వంగలపూడి అనిత



పాయకరావుపేట (చైతన్యరథం): ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తన సొంత నియోజకవర్గం పాయకరావుపేటలో పర్యటించారు. జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో.. నిరుపేదలకు ఏ ఇబ్బంది కలగకుండా ఒక రోజు ముందుగానే కూటమి ప్రభుత్వం పింఛన్లు అందజేస్తోంది. ఇందులో భాగంగానే నక్కపల్లి మండలం ఉద్దండపురం గ్రామంలో ఆవాల గోవిందు అనే లబ్ధిదారుడి ఇంటికి మంత్రి వంగలపూడి అనిత వెళ్లారు. ఈ సందర్భంగా ఆ కుటుంబం యోగక్షేమాలను అడిగి తెలుసుకుని.. స్వయంగా టీ పెట్టించి వారిందరికీ అందించారు. అనంతరం వారితో కలిసి మంత్రి టీ తాగారు. ఆ తర్వాత ఇటీవల అనారోగ్యం కారణంగా శస్త్రచికిత్స చేయించుకున్న ఉద్దండపురం గ్రామ టీడీపీ కార్యకర్త ఆవాల నాగేశ్వరరావు నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని వంగలపూడి అని ధైర్యం చెప్పారు.

# ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ... ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజల కోసం ఎమ్మెల్యే గొండు శంకర్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. నియోజకవర్గం నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు నియోజకవర్గంలోని గార, శ్రీకాకుళం రూరల్ మండలం, శ్రీకాకుళం టౌన్ నుంచి పెద్ద ఎత్తున ప్రజలు విశాఖ ఎ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకొని వినతులను శనివారం అందజేశారు. ప్రతి ఒక్కరి సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కారం మార్గం చూపిస్తామని శంకర్ అన్నారు. కూటమి పాలనలో అందరికీ సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా గత ఐదేళ్లలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించక పోవడంతో పెద్ద ఎత్తున నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు అందుతున్నాయన్నారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్యం, విద్యుత్, డ్రైన్లు, సాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వినతులు అందుతున్నాయని వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కించే దిశగా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తున్నామని



గత 10 నెలల్లోనే ప్రజాప్రభుత్వంగా ప్రజలతో మన్ననలు అందుకున్నామని వివరించారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి, అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని శంకర్ వివరించారు. ఇళ్లు కావాలని పెద్ద ఎత్తున వినతులు అందుతున్నాయని రాష్ట్ర మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఒక ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండలం, తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై నేరుగా వారితో మాట్లాడి తెలుసుకున్నారు. హాస్పటల్ స్టాఫ్ రిజిస్టర్ మరియు మందుల స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఆసుపత్రిలో కావలసిన మందులను ముందుగానే ఇండెంట్ పెట్టుకోవాలని సిబ్బందికి సూచించారు. వస్తున్నది వర్షాకాలం కావున జ్వరాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, వైద్యులు, వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలను అందించాలని, అలాగే రోగులకు రిఫరెన్సులు తగ్గించి ఇదే హాస్పిటల్‌లో వీలైనంతవరకు చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అడ్డాకుల నరేష్, లుంబేసు మాజీ సర్పంచ్ తోయక జమ్మయ్య తదితరులు ఉన్నారు.

# పెన్షన్లు పంపిణీ చేసిన :ఎమ్మెల్యే కోండ్రు

## సచివాలయం ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించాలి



రాజాం (చైతన్యరథం): రేగిడి మండలం బూరాడ గ్రామంలో పింఛన్ల ను మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ స్వయంగా పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమంతో పాటు అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఖరీఫ్ కు ప్రతి ఎకరాకు నిరందిస్తామన్నారు. అలాగే నియోజవర్గంలో ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామన్నారు.ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు 100కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. పేద ప్రజలకు కొండంత అండగా, సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా మాజీ సీఎం స్వర్గీయ ఎన్టీఆర్ నిలిస్తే ఆయన బాటలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పయనిస్తూ ఏపీని పేదరికంలేని రాష్ట్రంగా నిలిపేందుకు అహర్నిశలూ శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రగతికి అసలైన కొలమానం సంక్షేమ పథకాలే, సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా సమపాళ్లలో అందించినప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. ప్రజలు సంతోషంగా ఉంటారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా పరిపాలన సాగిస్తోందనాడు. పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం సంక్షేమానికి, మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వస్తోందన్నారు. బూరాడ గ్రామ సచివాలయం ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో లేరనే ప్రచారం జరుగుతుంది,ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలుచేయాలని సూచించారు.లేదంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో దూబ ధర్మారావు, గురవాన నారాయణ రావు,వావిలపల్లి నాగభూషణ రావు, వి అప్పారావు నాయుడు, జి శ్రీనివాసరావు,చల్లా భుజంగరావు, కేత శంకర్, మజ్జి శ్రీను, జడ్డు ఉషారాణి, కడగల నాగరాజు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవాడలో యోగాంధ్ర... పాల్గొన్న రైతులు

యోగాంధ్రాలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మాసోత్సవం జరుగుతోంది. శనివారం నగరంలోని బీఆర్టీఎస్ రోడ్‌లో కలెక్టర్ లక్ష్మీశా ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. రైతులతో కలిసి వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు, కలెక్టర్ లక్ష్మీ శా, మున్సిపల్ కమీషనర్ ధ్యాన్ చంద్ యోగాసనాల్లో పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల రైతులు యోగాంధ్రలో పాల్గొని ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు మాట్లాడుతూ... రైతులతో కలిసి యోగాలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ప్రతిరోజూ యోగాసనాల ద్వారా ప్రజల్లో మార్పు తీసుకువస్తున్నారని తెలిపారు. చిన్న చిన్న టెక్నిక్ ద్వారా యోగాను పాటిస్తే మంచి ఆరోగ్యం సంపాదించవచ్చున్నారు. కామన్ యోగాసనాలతో అనేక రుగ్మతలను దూరం పెట్టవచ్చని చెప్పుకొచ్చారు. నేడు బిజీ లైఫ్‌లో అందరూ ఎంతో ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వస్తోందని.. బీపీ, షుగర్‌లు, ఇతర జబ్బులు పెరుగుతున్నాయన్నారు. యోగాసనాల ద్వారా వీటిని శరీరంలోకి రాకుండా చేయవచ్చని తెలిపారు.

# రాజకీయం కంటే అభివృద్ధే మన లక్ష్యం

## •చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్‌కుమార్



చింతలపూడి (చైతన్యరథం): రాజకీయం కంటే అభివృద్ధే మన లక్ష్యమని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే సొంగ రోషన్‌కుమార్ వ్యాఖ్యానించారు. శనివారం చింతలపూడిలోని మొహిద్దిన్ కుంట ఆధునీకీకరణకు చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ రాంబాబు ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ మాట్లాడుతూ... రూ.25 లక్షలతో ప్రజారోగ్య సంక్షేమ నిమిత్తం వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పాత బస్టాండ్‌లో ఉన్న మంగ బావి వద్ద అమృత్ 2.0 పథకంలో భాగంగా వాటర్ ప్లాంట్‌ను నిర్మిస్తున్నామని, ప్రతి ఒక్కరికి డ్రింకింగ్ ప్యూరిఫైర్ వాటర్ అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, నాణ్యమైన కేబుల్ వైర్లతో, నూతన పోల్స్‌తో సెంట్రల్ లైటింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం : వనమాడి కొండబాబు



కాకినాడ (చైతన్యరథం): రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందనడానికి ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్లు ఒక నిదర్శనమని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం ఒకటో తేదీనే ఆదివారం సెలవు దినం సందర్భంగా ఒక రోజు ముందుగానే లబ్దిదారులకు ఇబ్బందులు లేకుండా పెన్షన్ నగదు అందజేస్తోందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక 15వ డివిజన్ ఏటిమొగ నందు నిర్వహించిన కార్యక్రమంలో కొండబాబు పాల్గొని లబ్దిదారులకు ఫెన్షన్ల నగదు మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యత ఇస్తూ పాలన కొనసాగిస్తుంది, కూటమి నాయకులు సచివాలయం సిబ్బందితో కలిసి ప్రతి నెలా ఒకటవ తేదీనే లబ్దిదారులకు ఫెన్షన్లు పంపిణీ చేసేందుకు కృషిచేస్తున్నారని, ఈసారి ఒక రోజు ముందుగానే ఫెన్షన్ మొత్తాలను అందజేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశల వారీగా అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని, త్వరలోనే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కేవలం ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ ప్రజల మనసులలో కూటమి ప్రభుత్వం సుస్థిర స్థానాన్ని స్థిరం చేసుకుంటోందని చెప్పారు.

# అన్ని వర్గాల సంక్షేమమే మా లక్ష్యం : యరపతినేని



గురజాల (చైతన్యరథం): ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధికి కట్టుబడి ఉందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. శనివారం పిడుగురాళ్ల పట్టణంలోని 26వ వార్డుకు చెందిన లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ... పెన్షన్ మొత్తాన్ని పెంచడం అనేది సమాజంలోని పేద మరియు బలహీన వర్గాల కష్టాలను, ముఖ్యంగా వృద్ధులు మరియు బలహీనులు, వితంతువులు మరియు వికలాంగుల కష్టాలను తగ్గించడానికి, గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు ఒక ప్రధాన సంక్షేమ చర్య అని అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి ఇచ్చిన హామీ మేరకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్లు ఒకేసారి పెంచడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. దోచుకోవడమే లక్ష్యంగా సాగిన వైసీపీ పాలనకు ప్రజలు చరమగీతం పాడారని ఇకపై రాష్ట్రానికి అన్ని మంచిరోజులేనన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మండల తాసిల్దార్ పి.మధు బాబు, పిడుగురాళ్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇక నాన్‌స్టాప్ వర్షాలే వర్షాలు... జోరుగా వానలు

నైరుతి రుతుపవనాల కారణంగా ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.. దీంతోపాటు.. వాయుగుండం ప్రభావం కూడాకనిపిస్తోంది.. ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక ప్రకటన జారీ చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో నైరుతి రుతుపవనాలు విస్తరిస్తున్నాయని తెలిపింది. రుతుపవనాల రాకతో జూన్ రెండోవారం నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనావేసింది. రుతుపవనాలు విస్తరిస్తుండటంతో ఏపీ, తెలంగాణలో వర్షాలు మరో వారం కంటిన్యూ అయ్యే ఛాన్స్ ఉంది. రుతుపవనాల ప్రభావంతో ఏపీలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని అమరావతి వాతావరణ కేంద్రం చెప్పింది.. రానున్న మూడు రోజులు రాష్ట్రంలో మేఘావృత వాతావరణంతో పాటు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# మచిలీపట్నం ఘటనపై స్పందించిన మహిళా కమిషన్ చైర్మన్



అమరావతి (చైతన్యరథం): 70 ఏళ్ల వృద్ధ ఉపాధ్యాయుడు ఓ మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. శారీరకంగా తనకు సహకరించాలంటూ ఆ ఉపాధ్యాయుడు బాలిపై ఒత్తిడి తెచ్చాడు. ఆయన వేధింపులు తాళలేక బాలిక ఆత్మహత్యాయత్నం చేసింది. తల్లిదండ్రులు సరైన సమయంలో గుర్తించటంతో.. ప్రాణాలతో బయటపడింది. ఇక, ఈ ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ శైలజ రాయపాటి స్పందించారు. లైంగిక వేధింపులకు గురైన బాలిక కుటుంబానికి ఫోన్ చేసి పరామర్శించారు. బాధిత బాలికతో వీడియోకాల్లో మాట్లాడి ధైర్యం నింపారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిందితులు ఎంతటి వారైనా సరే తప్పని సరిగా శిక్షపడేలా చేస్తానని శైలజ రాయపాటి బాలిక కుటుంబానికి హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఇటువంటి దురాగతాలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ప్రభుత్వం అందిస్తున్న50% సబ్సిడీతో పశువుల దాణా రైతులకు అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట (చైతన్యరథం): జగ్గంపేట మండలం ఇర్రిపాక రైతు భరోసా కేంద్రంలో రైతులకు మేలు రకమైన పశువుల దానా పంపిణీ చేసిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నాలుగు టన్నుల దాన ఇర్రిపాక గ్రామానికి మొత్తం 15 మంది పాడి రైతులకు అందించడం జరిగింది. పంతం బాబు, చీపురుపల్లి నాయుడు,మగపు గంగరాజు,గొర్రిపాఠి సత్యనారాయణ,గొర్రిపాఠి భాస్కర్,పిండి మహేష్, లావుడు అప్పారావు, మగపు లక్ష్మి, పిండి వెంకటేశ్వరావు. తదిత రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాడి రైతులకు మేలు రకమైన దాణాను 50% సబ్సిడీతో అందించడం జరుగుతుంది. 1110/- రూపాయల ధర కలిగిన 50 కేజీల దానాను 50% సబ్సిడీతో అంటే కేవలం 555 /- రూపాయలు రైతు చెల్లించినచో 50 కేజీల దానను అందించడం జరుగుతుంది అన్నారు ఒక్కొక్క రైతుకు మూడు పశువులకు గరిష్టంగాను నెలకు 150 కేజీలు అదే మూడు నెలలకు గాను 450 కేజీలు దానాను బుక్ చేసుకోవచ్చును రైతులకు పాడి రైతులు భారత్ పసుధాన్ యాప్ నందు నమోదై ఉండవలెను. పశువులకు చెవిపోగులు వేసి ఉండవలెను, టీకాలు సకాలంలో వేయిస్తున్న పశువులు అర్హత కలిగి ఉండును.ఎస్సీ ఎస్టీ మరియు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న పాడి రైతులు అర్హులుఅన్నారు. పాడి పశువులను కలిగిన రైతు గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లి పశువుల దానను బుక్ చేసుకొనవచ్చును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# కూటమి పాలనలో సంతోషంగా ప్రజలు : ఎమ్మెల్యే చినరాజప్ప



సామర్లకోట (చైతన్యరథం): కాకినాడ జిల్లా సామర్లకోట మండలం గోంచాల గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప పాల్గొన్నారు. లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ శరవేగంగా కొనసాగుతోందని, శనివారం ఉదయమే పింఛన్ల పంపిణీ మొదలుకాగా ఇప్పటి వరకు 84 శాతం మేర పంపిణీ పూర్తి అయ్యింది. జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు ప్రభుత్వం అందజేస్తోందని, ఇప్పటి వరకు మొత్తం 50.98 లక్షల మంది లబ్ధిదారులకు ఇళ్ల వద్దే పింఛన్లను అందజేయడం జరిగిందన్నారు. మొత్తం 63 లక్షల మందికి పింఛన్ ఇచ్చేందుకు ప్రభుత్వం రూ.2,717 కోట్లు విడుదల చేసిందని, అత్యధికంగా అనంతపురం జిల్లాలో 89.38 శాతం మేర పంపిణీ పూర్తి అయ్యిందన్నారు. కూటమి ప్రభుత్వ లక్ష్యం ప్రజా సేవనని, సామాజిక పెన్షన్ల పెంపుతో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభరాజా

ప్రత్తిపాడు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీలో భాగంగా శనివారం ప్రత్తిపాడు మండలం, ఒమ్మంగి గ్రామంలో వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను స్వయంగా కలుసుకొని పింఛన్లు సకాలంలో అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందే పింఛన్లు పంపిణీ చేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్డీయే కూటమి శ్రేణులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఒకరోజు ముందుగానే పింఛన్ల వసంతం

- లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు అందజేసిన ఎమ్మెల్యే నసీర్
- ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు



గుంటూరు (చైతన్యరథం): లబ్ధిదారుల ఇంటికి ఒకరోజు ముందుగానే పింఛన్ల వసంతం వచ్చిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఒకటో తేదీన ఆదివారం రావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందు శనివారమే సచివాలయ సిబ్బందితో పింఛన్ల పంపిణీ చేపట్టింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 11వ వార్డు, మూడో వార్డుల్లోని ఆనంద పేట, రాజీవ్ గృహకల్ప ప్రాంతాలలో స్వయంగా పింఛన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి ఎమ్మెల్యే నసీర్ పలకరించారు. వారి ఆరోగ్య, ఆర్థిక వివరాలు తెలుసుకొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే పెన్షన్లు అందిస్తోందని తెలిపారు. గత ఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రూ.1000 పింఛను పెంచడానికి నాలుగు సంవత్సరాలు పట్టిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.1000 పెన్షన్ పెంచిన ఘనత చంద్రబాబునాయుడుకు మాత్రమే దక్కుతుందని చెప్పారు. గతంలోనూ 200 ఉన్న పెన్షన్లు 10 రెట్లు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భర్త చనిపోతే వెంటనే ఆ పెన్షన్ ను భార్యకు అందించామని తెలిపారు. పింఛన్లు అందుకున్న లబ్ధిదారులు కళ్లో ఆనందాన్ని ఎప్పటికీ మర్చిపోలేని ఎమ్మెల్యే నసీర్ అన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు శనివారం ఉదయం పంపిణీ చేశారు. విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలోని ఉదయం లబ్ధిదారుల వద్దకు వెళ్లి వితంతు, వికలాంగ, వృద్ధాప్య పింఛన్లను అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్న ఆయన వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ జూన్ ఒకటో తేదీ ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేసిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కింది అన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులందరికీ పింఛన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం : ఎమ్మెల్యే కన్నా



సత్తెనపల్లి (చైతన్యరథం) : రాష్ట్రంలో పెన్షన్లు పంపిణీ ఒక చరిత్రగా మిగిలిపోతుందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శనివారం సత్తెనపల్లి పట్టణంలో 29వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు కార్యక్రమం చేపట్టారు. ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లిన కన్నా లక్ష్మీనారాయణ పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కాలం పూర్తియిన నేపథ్యంలో స్పౌజ్ కేటగిరీ కింద కొత్తగా 89,788 మందికి కొత్తగా పెన్షన్లు ఇవ్వాలని ప్రభ్వుం నిర్ణయించడం జరిగిందని, జూన్ 12న వీరికి పెన్షన్లు పంపిణీకి ముహూర్తం ఖరారు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన ప్రభుత్వం.. వీరికి పంపిణీ దిశగా నిర్ణయం తీసుకుందని, ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ పొందుతున్న భర్త చనిపోతే, భార్యకు తదుపరి నెల నుంచే పెన్షన్ ఇవ్వటం మొదలు పెట్టారు. 2023 డిసెంబరు 1 నుంచి 2024 అక్టోబరు 31 మధ్య ఇదే కేటగిరీకి చెందిన అర్హులకు కూడా పెన్షన్ ఇవ్వాలని సెర్ప్ ఆదేశించింది. ఇందుకు సంబంధించి లబ్ది దారులు గ్రామ, వార్డు సచివాలయాల్లో పూర్తి వివరాలు ఇవ్వాలని సూచించారు. కొత్తగా పెన్షన్ల మంజూరు ద్వారా దాదాపు రూ 36 కోట్ల మేర ప్రభుత్వం పైన అదనపు భారం పడనుందని అయినా ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా సంక్షేమం

•వినుకొండలో పింఛన్ల పంపిణీలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ, మక్కెన



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర్నుంచి సంక్షేమం మూడు పువ్వులు, ఆరు కాయలుగా అమలవుతోందని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వెల్లడించారు. ప్రతి నెల 1వ తేదీనే 65లక్షలమందికి ఉదయమే తలుపు తట్టి మరీ పింఛన్లు ఇస్తున్నారని, 1వ తేదీ సెలవు అయితే ముందు రోజే లబ్దిదారులకు పింఛన్లు అందిస్తూ ఉండడం ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి మనసుకు నిదర్శనమన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్లు ఎప్పుడు వస్తాయో తెలియని అయోమయం, అర్హుల పేర్లు కూడా తొలగించిన పరిస్థితుల నుంచి ఎన్డీయే ప్రభుత్వం రాగానే సీఎం చంద్రబాబు మంచి సంప్రదాయానికి శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషం ఇస్తోందన్నారు. వినుకొండ 26వ వార్డు కట్టకింద బజారు ప్రాంతంలో చీఫ్‌విప్ జీవీ పలువురు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ... ఇచ్చినమాట నిలబెట్టుకునే ఏకైక నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. లబ్ధిదారుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని ఎవరైనా పలు కారణాలతో 3నెలలు పింఛన్ తీసుకోకపోయినా ఒకేసారి అందజేస్తున్నామన్నారు. వినుకొండలో ప్రతినెల 5,250 మందికి, రూ.2కోట్ల 31 లక్షల 50వేలు పింఛన్లుగా అందిస్తున్నామన్నారు. గతంలో రూ. 3వేలు ఉన్న పింఛన్‌ను ఇప్పుడు రూ. 4వేలు చేశారు. విభిన్న ప్రతిభావంతులకు రూ. 3వేల నుంచి రూ.6వేలకు పెంచిన విషయం గుర్తు చేశారు. ఇంట్లో పింఛన్ అందుకుంటూ ఉన్నవారు ఎవరైనా చనిపోతే ఆ ఇంట్లో అర్హత ఉన్నవారికి 15రోజుల్లోనే పింఛన్ ఇస్తున్నామన్నారు. 2నెలల తర్వాత కొత్త పింఛన్లు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు సదరం సర్టిఫికేట్లు తీసుకుని పింఛన్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల తరఫున రుణాల ద్వారా కూడా పేదల అభివృద్ధికి బాటలు వేస్తున్నామన్నారు. విజన్-2047, అప్పటికి రాష్ట్ర తలసరి ఆదాయం రూ.55లక్షలకు చేర్చాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యంగా చెప్పారు. ప్రధాని మోదీ కూడా రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టుకు నిధులతో పాటు అనేకాంశాల్లో రాష్ట్రానికి సహాయ, సహకారాలు అందిస్తున్నారని అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గ్రామాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్నారని, సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తున్నారని తెలిపారు. 20 లక్షల మంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీబీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్



మచిలీపట్నం (చైతన్యరథం): ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం ఉదయం నగరంలోని తన కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మంత్రి ప్రజల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ప్రతి శుక్రవారం శాసనసభ్యులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి నియోజకవర్గంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలు తీర్చాలని సూచించారన్నారు. ఇందులో భాగంగానే శనివారం ప్రజాదర్బార్ నిర్వహించామని ఇప్పటిదాకా 100 అర్జీలు వచ్చాయని వాటన్నిటిని పరిష్కరించాలని కోరుతూ సంబంధిత అధికారులకు వాటిని పంపిస్తున్నామన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేస్తున్నామన్నారు. అర్జీలలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రధాన సమస్యలైన రెవెన్యూ, భూమి,ఇళ్ల స్థలాలు, డ్రైనేజీ, గుంతల రహదారులు వంటి ప్రధాన సమస్యలు ఉన్నాయన్నారు. వచ్చే జూన్ నెల 12 వ తేదీన కొత్తగా 95 వేల మందికి పింఛన్లు ఇవ్వబోతున్నామన్నారు. రేషన్ కార్డులు కూడా సరిచేసి కొత్తవి ఇవ్వడం జరుగుతుందన్నారు. నిత్యావసర సరుకులు ఎండీయూ వాహనాల ద్వారా సరిగా పంపిణీ కాకపోవడంతో వాటిని నిలుపుదల చేసి వచ్చే జూన్ నెల 1వ తేదీ నుండి పూర్వ పద్ధతిలోనే చౌక దుకాణాల ద్వారా ఆ సరుకులను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రజలు వారికి వీలైన సమయంలో చౌక దుకాణాలకు వెళ్లి కావలసిన సరుకులు తెచ్చుకునే సౌలభ్యం ఉందన్నారు. పేదలకు కళ్ళు దెబ్బ తినకుండా ఉండాలనే ఉద్దేశంతో తొలిదశలో దీపం-1 పథకం కింద కోటి గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయడం జరిగిందన్నారు. దీపం 2 పథకం కింద ప్రస్తుతం ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తున్నామన్నారు. వచ్చే జూన్ మాసంలో పాఠశాలలు తెరిచే సమయానికి తల్లికి వందనం పథకం కింద విద్యార్థుల చదువు కోసం 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు. అలాగే పట్టెడన్నం పెడుతున్న రైతన్నలను ఆదుకోవాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 6000 రూపాయలకు మరో 14 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం జోడించి మొత్తం 20 వేల రూపాయలను అన్నదాత సుఖీభవ పథకం కింద 3 విడతల్లో ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలందరూ సహకారం అందించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మంత్రి కోరారు.

# సేవావేత్త సోనూసూద్‌ని కలిసిన మాజీమంత్రి ప్రత్తిపాటి



హైదరాబాద్/ చిలకలూరిపేట (చైతన్యరథం): తన నటనతోనే కాకుండా సేవా కార్యక్రమాలతోనూ నటుడు సోనూసూద్ ప్రజల మనసుల్లో నిలిచారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని ట్రైడెంట్ హోటల్లో మాజీమంత్రి నటుడు సోనూసూద్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమై సేవా కార్యక్రమాలపై మాట్లాడారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి సోనూసూద్‌కి వివరించారు. తాజాగా చిలకలూరిపేట పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వహించిన ఉచిత నేత్రవైద్య శిబిరం గురించి సోనూసూద్‌కి ప్రత్తిపాటి తెలియచేశారు. వేలమందికి నేత్రవైద్యసేవలు అందించడంపై సోనూసూద్ సంతోషం వ్యక్తంచేసి, ప్రత్తిపాటిని అభినందించారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఎప్పుడు స్థాపించింది.. ఇన్నేళ్లలో ఏ రకమైన కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు ఏ విధమైన సేవలు అందించిందనే వివరాల్ని ప్రత్తిపాటి ప్రజంటేషన్ ద్వారా సోనూసూద్‌కి వివరించారు. వీలుచూసుకొని చిలకలూరిపేటకు రావాలన్న ప్రత్తిపాటి విజ్ఞప్తిపై సోనూసూద్ సానుకూలంగా స్పందించారు. మంచి కార్యక్రమం చేపట్టి, తనకు తెలియచేస్తే తప్పకుండా వస్తానని సోనూసూద్ ప్రత్తిపాటికి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# ఆర్హులందరికీ ప్రభుత్వ పథకాలందాలి

**అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం, చీర్లదిన్నె పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి**

కనిగిరి, (చైతన్యరథం): ప్రతి వ్యక్తి ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం పొందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని



ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి అన్నారు. కనిగిరి మండలంలోని చీర్లదిన్నె పంచాయితీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో మమేకమై, వారి జీవన పరిస్థితులు, సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పింఛన్ అందుకునే ప్రతి వ్యక్తి ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం పొందాలన్నదే తన లక్ష్యమని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి లబ్ధిదారునికి చేరేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొని పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి**

కావలి, (చైతన్యరథం): పట్టణంలోని 18, 29వ వార్డులలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ తో కలిసి శనివారం పంపిణీ చేశారు. ఒకటవ తేదీకి ఒక్క రోజు ముందే ఎమ్మెల్యే స్వయంగా ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ పంపిణీ చేయడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.



## పండుగలా పెన్షన్ల పంపిణీ







# పేద ప్రజల ఆరాధ్య దైవం సీఎం చంద్రబాబు

**మంత్రి డాక్టర్ నారాయణ పిలుపు మేరకు వేకువజాము నుండి ప్రతి ఇంటికీ వెళ్లి పెన్షన్ల పంపిణీ**

నెల్లూరు, (చైతన్యరథం): మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు నగర మూడు, నాలుగు, ఐదు, డివిజన్ల తెలుగుదేశం పార్టీ మహిళా క్లస్టర్ ఇన్చార్జి ఏ మంజుల శనివారం వేకువజాము నుండి మూడు నాలుగు ఐదు డివిజన్ల ప్రతి ఇంటికీ వెళ్లి అవ్వ తాతలకు వికలాంగులకు పెన్షన్లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం సెలవు కావడంతో పేదల మహిళల బాధలను గుర్తించి ఒకరోజు ముందే రాష్ట్ర పేద ప్రజలకు పెన్షన్లను అందించి రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవముగా సీఎం చంద్రబాబు నిలిచిపోయారని పెన్షనర్లు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ పెంచలయ్య, మంజుల, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నెల్లూరు రూరల్‌లో...

నెల్లూరు రూరల్: నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, ఆదేశాల మేరకు క్లస్టర్ ఇంచార్జి షంషుద్దీన్, సూచనలతో 36 డివిజన్, అధ్యక్షులు షేక్ అబ్దుల్ రసూల్, సూచనలతో 36 డివిజన్లలో బట్వాడి పాలెం, మసీదు వీధి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితో కలిసి టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఊరందూరు సురేంద్ర బాబు, షేక్ ముజుముల్ పాల్గొన్నారు.







## పీ4 ద్వారా పేదల జీవితాల్లో సమూల మార్పులు

**వీఆర్ హైస్కూల్ పనులను ఆకస్మికంగా పరిశీలించిన మంత్రి నారాయణ**

నెల్లూరు, (చైతన్యరథం): పీ4 ద్వారా పేదల జీవితాల్లో సమూలమైన మార్పులు తీసుకురానున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు వీఆర్ హైస్కూల్‌లో రాత్రింబవళు కొనసాగుతున్న ఆధునీకరణ పనులను శనివారం రాత్రి మంత్రి ఆకస్మికంగా పరిశీలించారు. పనుల్లో మరింత వేగం పెంచాలని మంత్రి ఆదేశించారు. ప్లే ఎక్విప్ మెంట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్లే క్లాస్ లో చిన్నారులకోసం ఏర్పాటు చేసిన బల్లలు, కుర్చీలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి మాట్లాడుతూ నెల్లూరు వీఆర్ హైస్కూల్‌ను దేశంలోనే మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దబోతున్నామన్నారు. 120 ఏళ్ల చరిత్ర ఉన్న స్కూల్‌ని గత ప్రభుత్వం మూసేసిందని మండిపడ్డారు. అయితే కూటమి ప్రభుత్వం అంతటి గొప్ప చరిత్ర కలిగిన హై స్కూల్ ను సర్వాంగ సుందరంగా పునః ప్రారంభించబోతోందని తెలియజేశారు. ఇందుకు విద్యాశాఖ నుంచి అనుమతులు కూడా వచ్చేసాయన్నారు. నిరుపేద విద్యార్థుల కోసం ఈ స్కూల్ ని సిద్ధం చేస్తున్నామని చెప్పారు. డీఎస్సార్ కంపెనీ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , లెగసీ కాంట్రాక్టర్లు కూడా కొన్ని స్కూల్స్ దత్తత తీసుకోవడం శుభ పరిణామం అన్నారు. రూరల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కూడా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, ఇంచార్జి కలెక్టర్ కార్తీక్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.



## ఇంటింటికీ వెళ్ళి పెన్షన్ల పంపిణీ

**స్వయంగా పాల్గొన్న ఎమ్మెల్యే కందులు**

మార్కాపురం, (చైతన్యరథం): మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డిమార్కాపురం పట్టణంలోని శాంతి క్లినిక్ ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు పెన్షన్ లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసి యోగక్షేమాలు అడిగి వారితో ముచ్చటించారు. వార్డులోని సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



# చేతల్లో చంద్రబాబు.. మాటల్లో జగన్

**ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

కలిగిరి, (చైతన్యరథం): వైసీపీ కేవలం మాటలకే పరిమితమయ్యే పార్టీ అని తెలుగుదేశం చేతల్లో చూపించే పార్టీ అని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం కలిగిరి మండలం వీర్నకల్లు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, పింఛన్ దారులకు ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, సరిగ్గా సంవత్సరం క్రితం రెండు నెలలు పింఛన్ పంపిణీ చేయలేక జగన్ చతికిల పడ్డాడన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు మూడు వేల పింఛన్ 4000 పెంచడంతోపాటు గత మూడు నెలలది కలిపి 7000 రూపాయలు అందజేసిందన్నారు. జూన్ ఒకటో తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం జరిగిందన్నారు. ఆరు నెలల



కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా గుంతలు పడిన రోడ్లను బాగు చేసిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి తీవ్రంగా శ్రమిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు, యువత ఉద్యోగ కల్పనకు అలుపెరగని పోరాట యోధునిగా యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ బాబు శ్రమిస్తున్నారన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తున్నారని తెలిపారు. విజన్ ఉన్న నాయకుడితో కలిసి నడిసి పయనిద్దామని పిలుపునిచ్చారు. గ్రామంలో ఇద్దరు వృద్ధులు పింఛన్ రావడంలేదని తెలుపగా, వారికి పింఛన్ అంతే విధంగా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, వెంగప నాయుడు ఎంపీడీవో ప్రత్యూష, కలిగిరి సీఐ వెంకటనారాయణ, రమణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, తెలుగుదేశం ముఖ్య నాయకులు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# యువగళం బృందానికి మంత్రి సవిత సైకిళ్ల పంపిణీ

## మహానాడు సక్సెస్‌తో అభినందన నజరానా

పెనుకొండ, (చైతన్యరథం) కడపలో నిర్వహించిన మహానాడు విజయవంత కావడంతో మంత్రి సవిత ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు జరిగాయి. మంత్రి సవిత తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ మహానాడుకు పెనుకొండ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చారని ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. పెనుకొండ నుండి కడపకు 44 మహానాడు సందర్భంగా 44 మంది యువగళం బృందం సైకిళ్లపై ర్యాలీ రావడంతో ఎంతో ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా వారందరినీ అభినందించి భవిష్యత్తులో పార్టీ ఏమి ఆదేశించినినా ఇదే ఉత్సాహంతో అన్ని కార్యక్రమాలకు పాల్గొనాలని తెలిపారు. అనంతరం వారందరినీ ప్రత్యేకంగా అభినందించి యువగలం ర్యాలీలో సైకిల్ యాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కొక్కరికీ ఒక్కొక్క సైకిల్ అందజేశారు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..





# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## త్వరలో తల్లికి వందనం, ఆగస్టులో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం. ఎమ్మెల్యే పల్లె సింధూర

పుట్టపర్తి, (చైతన్యరథం): పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గం లోని కొత్త చెరువు మండలం నాగిరెడ్డిపల్లి , ఇరగం పల్లి లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పేదలకు పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ పేదలకు సకాలంలో పింఛన్ల మంజూరుకు కూటమి ప్రభుత్వం అందజేస్తోందని తెలిపారు. పేదలకు ఈరోజు పింఛన్లు పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. ఇంటిలో చదువుకొనే ప్రతి విద్యార్థికి జూన్ మాసంలో రూ.15 వేలు తల్లికి వందనం అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.ఆగస్టులో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలుచేస్తామని పేర్కొన్నారు. ఇరగాం పల్లి నుంచి తలమర్లకు సుమారు 2 .56 కిలోమీటర్లు తారు రోడ్డు రూ.94 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. మంచి చేసే ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఆశీస్సులు ఉండాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసిందని అయినప్పటికీ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తోందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో 18 కోట్లతో రహదారుల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అనంతరం బుక్కపట్నం మండల కేంద్రంలో కోట వీధిలో, జానకంపల్లిలో, పుట్టపర్తి మున్సిపాలిటీలోని కర్ణాటక నాగేపల్లిలో పింఛన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సాలెక్క గారి శ్రీనివాసులు, మండల కన్వీనర్లు శ్రీనివాసులు, రామకృష్ణ, మల్లి రెడ్డి ,ప్రధాన కార్యదర్శి గంగాధర్, మైలే శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్ల పంపిణీ అమలు

## కార్యక్రమంలో పాల్గొన్న మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం, చైతన్యరథం): మంత్రాలయం మండలం సుగురు గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి సచివాలయం సిబ్బందితో కలిసి పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేశారు. రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట తప్పకుండా పెన్షన్ పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమయిందన్నారు. ఇదిలావుండగా గత జనవరి నెలలో బైక్ ఆక్సిడెంట్ అయి మరణించిన పద్మశాలి శారదమ్మ టీడీపీ సభ్యత్వం కలిగి ఉండటంతో వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం విడుదల చేసిన 5 లక్షల రూపాయల ప్రమాద బీమాను రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజల మనస్సు గెలుచుకున్న ఎమ్మెల్యే పల్లె

కొత్త చెరువు, (చైతన్యరథం): పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్త చెరువు మండలం ఇరగం పల్లి లో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానికంగా ఇళ్ల ముందు మురుగు నీరు నిలిచి దోమలు ఈగలు వాలి రోగాలు వస్తున్నాయని ప్రజలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. తక్షణం స్పందించిన ఎమ్మెల్యే వెంటనే జేసీబీని పిలిపించి మురుగు నీటిని తొలగించాలని స్థానిక ఎంపీడీఓ నటరాజ్, గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. అప్పటికప్పుడే జేసీబీ ద్వారా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దగ్గర ఉండి మురుగు నీటి మడుగును తీయించారు.



## రైతు సంక్షేమమే కూటమి ధ్యేయం

దర్శి, (చైతన్యరథం): మండల కేంద్రమైన తాళ్లూరులో శనివారం వ్యవసాయ కార్యాలయంలో రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతుమన కూటమి ప్రభుత్వంలో రైతుల సంక్షేమం అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయం అభివృద్ధి చేసేందుకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందజేయడం జరుగుతుందన్నారు. రైతు మిషన్ ద్వారా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమం లో తాళ్లూరు మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్షులు మేదగం వెంకటేశ్వర రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు టీడీపీ నాయకులు, సీనియర్ నాయకులు, నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు, మహిళలు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అంతకుముందు డాక్టర్ లక్ష్మీ పెన్షన్లు పంపిణీ చేశారు.



## రామకృష్ణ మృతి పార్టీకి తీరని లోటు

### మాజీ మంత్రి పల్లె

నల్లమాడ, (చైతన్యరథం): గోపేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు రామకృష్ణ అనారోగ్యంతో కర్నూల్ హాస్పిటల్‌లో శుక్రవారం మధ్యాహ్న సమయంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి శనివారం రామకృష్ణ మృతదేహానికి తెలుగుదేశం జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల కన్వీనర్ మైలేశంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, దాదిరెడ్డి సాంబశివారెడ్డి, పుట్ల చెన్నకేశవులు, డీలర్ వెంకటరామిరెడ్డి, ఉత్తమ్ రెడ్డి, దాదిరెడ్డి విశ్వనాథరెడ్డి, బాలు, రాకేష్, ఉమాపతి నాయుడు, గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు పాల్గొని రామకృష్ణ మృతదేహానికి ఘన నివాళులు అర్పించారు.



## నవాజ్ కుటుంబానికి అండగా టీడీపీ

### నివాళులర్పించిన టీడీపీ నేత మౌర్య రెడ్డి

రాయచోటి, (చైతన్యరథం): రాయచోటి పట్టణానికి చెందిన నవాజ్ శుక్రవారం మధ్యాహ్నం కారు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. దీంతో శనివారం టిడిపి నాయకులు మౌర్య రెడ్డి నవాజ్ భౌతిక కాయానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మౌర్య రెడ్డి నవాజ్ కుటుంబ సభ్యులను ఓదారుస్తూ వారికి అండగా మేము ఉంటామని భరోసా నిచ్చి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి.. పేదల ఆరోగ్యానికి వారధి!

## పేదలకు రూ.9.68లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజు

మడకశిర, (చైతన్యరథం): పేదవారి ఆరోగ్యాన్ని నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) వారధిలా నిలుస్తోందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ విధానాన్ని అందించేందుకు కృషి చేస్తున్నానని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు అన్నారు. మడకశిరలోని తన క్యాంపు కార్యాలయంలో 15 మంది అర్హులకు రూ.9,68,525 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదవారి సంక్షేమం, ఆరోగ్యం గురించి నిరంతరం పరితపిస్తున్నారన్నారు. అన్నివేళలా పేదవారికి అండగా నిలవడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం. ఆపదలో, అవసరంలో ఉన్న పేదవారికి అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తూ నిలవడం కూటమి ప్రభుత్వ బాధ్యత అన్నారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పేదవారి సంక్షేమాన్ని గాలికొదిలేశాడన్నారు. సీఎంఆర్ఎఫ్ విధానాన్ని అటకెక్కించాడన్నారు. అరకొరగా ఇచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు కూడా కేవలం వైసీపీ వారికి మాత్రమే ఇచ్చి తన పక్షపాత వైఖరిని ప్రదర్శించాడన్నారు. కూటమి పాలనలో పారదర్శకంగా, అర్హత ఉన్న ఎవరికైనా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నానని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ వీరత్వానికి చిహ్నంగా సిందూరం

- భారత నారీశక్తిని సవాల్ చేసిన ఉగ్రవాదులకు కోలుకోలేని దెబ్బ
- మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్‌లో ప్రధాని మోదీ



భోపాల్: సింధూరం భారత మహిళల సౌభాగ్యానికి చిహ్నమైనప్పటికీ ఇప్పుడు అది నారీ శక్తి జాతీయ వీరత్వానికి చిహ్నంగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ఉదహరిస్తూ ఇది భారతీయ మహిళల ధైర్యం, శక్తి, సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందని చెప్పారు. రాణి అహల్యాబాయి హెూల్కర్ 300వ జయంతి సందర్భంగా భోపాల్లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్‌లో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ..పహల్గాంలో దాడికి పాల్పడి.. భారత నారీశక్తికి సవాల్ విసిరి.. ఉగ్రవాదులు వారి వినాశనాన్ని వారే కొనితెచ్చుకున్నారన్నారు. ఉగ్రదాడికి ప్రతీకారంగా.. 'ఆపరేషన్ సిందూర్‌లో పలువురు మహిళా అధికారిణులు పాల్గొని ఉగ్రవాదుల ఆచూకీ గల్లంతు చేశారని కీర్తించారు. ఉగ్రవాదులే కాదు.. వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని ప్రధాని పేర్కొన్నారు. ఆ సమయంలో భారత ఆడపడుచుల బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాక్ దాడులు చేసినప్పుడు అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలోని మహిళా బీఎస్ఎఫ్ బృందం మూడు రోజుల పాటు అఖ్నూర్‌లోని తమ ఫార్వర్డ్ పోస్టుల నుంచి పోరాడారని కీర్తించారు.

### అతి పెద్ద విజయం

మన సంప్రదాయంలో సిందూర్.. నారీశక్తికి చిహ్నం పహల్గాంలో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే కళ్ల చూడలేదు. మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. ఉగ్రవాదులు భారత నారీశక్తికి విసిరిన సవాలే వారి పాలిట, వారిని పోషిస్తున్న వారి పాలిట శాపంగా మారింది. పాకిస్థాన్ సైన్యం కూడా ఊహించని ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై మన సాయుధ దళాలు దాడులు చేశాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చేపట్టిన ఈ ఆపరేషన్ భారత చరిత్రలోనే అతిపెద్ద విజయం అని ప్రధాని వ్యాఖ్యానించారు.

ప్రధాని మోదీ భోపాల్ నుంచి ఇండోర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రయారిటీ కారిడార్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు.రూ.483 కోట్లతో నిర్మించిన కొత్త అటల్ గ్రామ సేవా సదన్ (పంచాయత్ భవన్) లకు ఇవ్వాల్సిన మొదటివిడత మొత్తాన్ని బదిలీ చేశారు. 18వ శతాబ్దానికి చెందిన మాల్వాలోని హెూల్కర్ రాజవంశానికి చెందిన రాణి అహల్యాబాయి అసాధారణ పాలన, సామాజిక సంక్షేమంపై నిబద్ధతను కొనియాడారు. రాణి అహల్యాబాయికి అంకితం చేసిన పోస్టల్ స్టాంప్, రూ.300 స్మారక నాణాన్ని ప్రధాని విడుదల చేశారు.

### పేదల కోసం అహల్యాబాయి కృషి


రాణి అహల్యాబాయి గురించి కీర్తిస్తూ.. అటు దేవుని ఆరాధన, ఇటు ప్రజల సేవ.. రెండింటికీ దేవి అహల్యాబాయి ఎలాంటి భేదం చూపలేదని ప్రధాని మోదీ అన్నారు. ఆమె పేదల జీవితాల్లో పురోగతి కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని చెప్పారు. కాశీలో సేవ చేసే అవకాశం నాకు లభించడం సంతోషకరమన్నారు. అక్కడే అహల్యాబాయి అభివృద్ధి పనులకు మొదట పునాది వేశారని మోదీ గుర్తు చేసుకున్నారు. ఆమె చేనేత రంగంలో మహిళలను శక్తివంతం చేశారని, నీటి సంరక్షణతో రైతులు ఎక్కువ ఆదాయం పొందేలా సహాయపడ్డారని వెల్లడించారు. స్త్రీలకు కూడా ఆస్తి హక్కులు ఉండాలని, భర్తలు అకాల మరణం చెందినా తిరిగి వివాహం చేసుకోవచ్చని అహల్యా ఆ కాలంలో చెప్పారని మోదీ అన్నారు.

### మహిళల కోసం..

ప్రస్తుత ప్రభుత్వం నీటి సరఫరా, గ్యాస్ కనెక్షన్, విద్యుత్ సరఫరా, వైద్య సంక్షేమ పథకాల ద్వారా సమాజ పురోగతి కోసం కృషి చేస్తోందన్నారు. గతంలో మహిళలు తమ అనారోగ్యాలను దాచుకునేవారు. తమ కుటుంబంపై భారం కాకూడదని భావించేవారు. కానీ, ఇప్పుడు ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా ఐదు లక్షల రూపాయల వరకూ వైద్య సహాయం పొందుతున్నారని మోదీ చెప్పారు. మూడు కోట్ల మహిళలను లఖ్‌పతి దీదీలుగా చేస్తామని మేము వాగ్దానం చేశాం. ఇప్పుడు వేలాది మంది మహిళలు స్వయం సహాయక బృందాలతో అనుసంధానమై ఉన్నారు. భారతదేశం గొప్ప సంస్కృతి కలిగిన దేశం. మన సంప్రదాయంలో సింధూరం నారీ శక్తికి చిహ్నం. శ్రీరాముడిని ఆరాధించడానికి హనుమంతుడు కూడా సింధూరం ఉపయోగించాడని ప్రధాని మోదీ ప్రస్తావించారు.

# పెరుగుతున్న కోవిడ్ కేసులు

## - ఆందోళన అవసరం లేదంటున్న నిపుణులు



న్యూఢిల్లీ: దేశంలో మళ్లీ కొవిడ్ కేసులు కలకలం రేపుతున్నాయి. దేశంలో మొత్తం 2,710 యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. గత వారం రోజులుగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక వంటి పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నట్లు పేర్కొన్నారు. కేరళలో అత్యధిక కేసులు వస్తున్నట్లు తెలిపారు. మహారాష్ట్ర, ఢిల్లీ తరువాత స్థానంలో ఉన్నాయి. నాలుగు రోజుల్లోనే కేసులు వేగంగా పెరిగినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. దేశంలో మే 26న మొత్తం 1,010 కేసులు నమోదవగా.. మే 30 నాటికి మొత్తం 2,710కు పెరిగినట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ వెల్లడించింది. అయితే కరోనా కొత్త వేరియంట్లపై భయాందోళనలు అవసరం లేదని.. ఇన్ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

గత 24 గంటల్లో మహారాష్ట్రలో కొవిడ్ బారిన పడ్డ ఇద్దరు మరణించగా.. ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, పంజాబ్, తమిళనాడులో ఒక్కో మరణం చొప్పున నమోదయ్యాయి. అధిక శాతం కొవిడ్ కేసుల్లో వ్యాధి తీవ్రత మధ్యస్థంగా ఉందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. కేరళలో అధిక కేసులు వెలుగులోకి రావడానికి కారణం అక్కడ టెస్టులు ఎక్కువగా చేస్తుండమే కారణం కావొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. మిజోరమ్‌లో దాదాపు ఏడు నెలల తరువాత రెండు యాక్టివ్ కొవిడ్ కేసులు వెలుగులోకి వచ్చాయి.

ఒమైక్రాన్ వేరియంట్‌కు చెందిన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8.1 అనే కరోనా ఉప వేరియంట్ల వల్ల కొత్త కేసులు వెలుగులోకి వస్తున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. వీటిని డబ్ల్యూహెచ్ఓ వేరియంట్ ఆఫ్ ఇంట్రస్ట్‌గా మాత్రమే పరిగణిస్తోంది. ఈ వేరియంట్‌లతో వ్యాధి తీవ్రత ఆందోళనకర స్థాయిలో ఉండదని నిపుణులు చెబుతున్నారు. అయితే, త్వరగా ఒకరి నుంచి మరొకరికి ఈ వైరస్ సోకే అవకాశం మాత్రం ఉందని అన్నారు.వీటి బారిన పడ్డవారిలో జ్వరం, ముక్కు కారడం, గొంతులో ఇబ్బంది,తలనొప్పి,అలసట, నీరసం వంటి సాధారణ ఫ్లూ లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని చెబుతున్నారు.

ఇక కేసులు పెరుగుతున్న నేపథ్యంలో అనేక రాష్ట్రాలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాయి. అవసరానికి తగినన్ని బెడ్స్, ఆక్సిజన్ సిలిండర్లు, టెస్టింగ్ కిట్స్, టీకాలను సిద్ధం చేసుకుంటున్నాయి. వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారు బహిరంగ ప్రదేశాల్లో తప్పనిసరిగా మాస్కు ధరించాలని నిపుణులు చెబుతున్నారు.

## దేశీయ రక్షణ వ్యవస్థలతోనే

# ఆపరేషన్ సిందూర్

- చైనాపై ఆధారపడిన పాకిస్థాన్
- ఐఐఎస్ఎస్ సమ్మిట్‌లో సీడీఎస్ అనిల్ చౌహాన్



సింగపూర్: ఆపరేషన్ సిందూర్‌లో దేశీయంగా అభివృద్ధి చేసుకున్న రక్షణ వ్యవస్థలనే భారత్ వినియోగించి, విజయం సాధించిందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. అదే సమయంలో పాకిస్థాన్ మాత్రం చైనా, ఇతర మిత్ర దేశాలపై ఆధారపడిందన్నారు. శనివారం సింగపూర్లో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ (ఐఐఎస్ఎస్) వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చౌహాన్ ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడా రు. పాకిస్థాన్ సొంత రక్షణవ్యవస్థలు బలంగా లేకపోవడంతో చైనాపై ఆధారపడింది. భారత్ ఆకాశ్ వంటి స్వదేశీ వ్యవస్థలనే ఉపయోగించింది. స్పేస్, శాటిలైట్ ఇంటెలిజెన్స్ అందరికీ అందుబాటులో ఉంది. మేము మా సొంత శాటిలైట్ వనరులతో సమర్థమంతంగా ఉగ్రశిబిరాలపై దాడులు నిర్వహించాం. ఆ సమయంలో చైనా లేదా విదేశీ శాటిలైట్ చిత్రాలపై పాకిస్థాన్ ఆధారపడింది. వారికి ఏ దేశం నుంచి అవి అందాయో స్పష్టంగా తెలియదు కానీ.. వారి మిత్రదేశాల నుంచే అంది ఉండవచ్చు. వాయు రక్షణ వ్యవస్థను మరింతగా అభివృద్ధి చేస్తున్నాం. ఆధునిక రక్షణ వ్యవస్థలో సొంతంగా నిలదొక్కుకుంటున్నాం. ఆత్మనిర్భర్ భారత్‌లోనే ఇది సాధ్యమవుతోంది. స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు, పెద్ద పరిశ్రమలు ఇప్పుడు రక్షణవ్యవస్థలో పెట్టుబడులు పెడుతున్నాయి. ఇదే మా అతిపెద్ద బలం. యుద్ధమంటూ వచ్చినప్పుడు నష్టం జరుగుతుంది. అయితే, నష్ట తీవ్రత కంటే. ప్రత్యర్థులపై మన స్పందన ఎలా ఉందనేది ముఖ్యం. కేవలం మూడు రోజుల్లోనే సమర్థమంతంగా, పౌరులకు ఎలాంటి నష్టం కలిగించకుండా మేం స్పందించామని చౌహాన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా భారత్ దీర్ఘకాల యుద్ధాలను ఎప్పుడూ కోరుకోదని.. అది దేశ అభివృద్ధిని మందగిస్తుందన్నారు. అలాగే రక్షణ రంగంలో ఆటోమేషన్ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

కాగా భారత్‌కు చెందిన ఆరు యుద్ధ విమానాలను కూల్చామంటూ పాక్ చేస్తోన్న ప్రచారం పూర్తిగా తప్పు అని సీడీఎస్ కొట్టిపారేశారు.

# ఫలించిన భారత్ దౌత్యం

## - ఉగ్రవాదుల మృతిపై కొలంబియా సంతాప ప్రకటన ఉపసంహరణ

బొగోటా: ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం తెలుపుతూ ఇచ్చిన ప్రకటనను కొలంబియా దేశంవెనక్కి తీసుకుంది. ఉగ్రవాదుల మృతికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడంపై భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందం నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈపరిణామం చోటు చేసుకుంది.

ఉగ్రవాదంపై పాకిస్థాన్ అనుసరిస్తున్న విధానాన్ని ఎండగట్టేందుకు భారత పార్లమెంటరీ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు పలు దేశాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అందులోభాగంగా థరూర్ నేతృత్వంలోని బృందం కొలంబియాకు వెళ్లింది. ఈ క్రమంలో ఆ దేశ విదేశాంగ శాఖ ఉప మంత్రి రోసా యెలాండ్ విల్లా విసెన్సియోతో బొగోటా నగరంలో థరూర్ భేటీ అయ్యారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి, ఆ తర్వాత భారత్ నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన పూర్తి విషయాలను ఆయన తెలియజేశారు. అనంతరం యెలాండ్ మీడియాతో మాట్లాడుతూ.. తమ ప్రకటనను వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత బృందం మాకు అన్ని విషయాలను తెలియజేసింది. కశ్మీర్లో ఏం జరిగిందనేది పూర్తిగా తెలుసుకున్నాం. దాడులకు దారి తీసిన పరిస్థితిపై అవగాహన వచ్చిందని పేర్కొన్నారు. ఈ ప్రకటన అనంతరం థరూర్ కొలంబియా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉగ్రవాదంపై తమ వైఖరిని వారు పూర్తిగా తెలుసుకున్నారని థరూర్ తెలియజేశారు.



# ఉక్రెయిన్‌పై రష్యా దాడులు

- ఎదురు దాడులకు దిగిన కీవ్
- యుద్ధం ముగింపుపై గందరగోళం



ఇటీవల తుర్కియే వేదికగా రష్యా, ఉక్రెయిన్ మధ్య ప్రత్యక్ష శాంతి చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. వాటివల్ల ఫలితం లేకపోవడంతో తాజాగా మరోసారి ప్రత్యక్ష చర్చల కోసం రష్యా ప్రతిపాదనలు చేసింది. ఒకవైపు శాంతి ఒప్పందానికి సన్నద్ధం అవుతున్నప్పటికీ మరోవైపు ఇరుదేశాలు దాడులు కొనసాగిస్తున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు మాస్కో.. కీవ్‌పై దాదాపు వందకు పైగా డ్రోన్లు, ఐదు క్షిపణులను ప్రయోగించినట్టు ఉక్రెయిన్ వైమానిక దళం పేర్కొంది. వాటిలో 42 డ్రోన్లను తమ సైన్యం ధ్వంసం చేసిందని తెలిపింది. జపోరిజ్జియా ప్రాంతంలోని ఫ్రంట్-లైన్ గ్రామం డోలింకాపై జరిగిన దాడిలో 9ఏళ్ల చిన్నారి మృతి చెందగా.. భారీగా ఆస్తి నష్టం సంభవించినట్టు జపోరిజ్జియా గవర్నర్ ఇవాన్ ఫెడోరోవ్ తెలిపారు. పలువురు గాయపడ్డారన్నారు. దీంతో కీవ్ సైతం మాస్కోపై ప్రతీకార దాడులు చేసింది. రష్యాలోని పలు ప్రాంతాలపై ఉక్రెయిన్ చేసిన డ్రోన్ దాడుల్లో 14మంది గాయపడ్డారని.. పలు భవనాలు ధ్వంసమయ్యాయని రష్యా ఆరోగ్యశాఖ వెల్లడించింది. శుక్రవారం ఉక్రెయిన్ ప్రభుత్వ సలహాదారు ఆండ్రీ యెర్మాక్ మాట్లాడుతూ.. సోమవారం ఇస్తాంబుల్‌లో రష్యాతో ప్రత్యక్ష శాంతి చర్చలను తిరిగి ప్రారంభించడానికి కీవ్ సిద్ధంగా ఉందని తెలిపారు. అయితే చర్చల ప్రారంభానికి ముందు యుద్ధం ముగింపుపై తన వైఖరిని తెలుపుతూ... వాగ్దానం చేసిన మెమోరాండాన్ని రష్యా తమకు అందించాలని షరతు పెట్టారు.

రష్యా- ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ఆపడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మే 19న ట్రంప్, పుతిన్ ఫోన్ కాల్లో దాదాపు రెండు గంటలకు పైనే మాట్లాడుకున్నారు.

అనంతరం పుతిన్ స్పందిస్తూ భవిష్యత్తు శాంతి ఒప్పందానికి సంబంధించి ఉక్రెయిన్‌తో కలిసి పనిచేయడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. మరోవైపు ఉక్రెయిన్‌తో పోరాడడానికి ఇప్పటికే వేలమంది సైన్యాన్ని, ఆయుధాలను మాస్కోకు పంపిన ఉత్తర కొరియా తాజాగా మరో 14 వేల మంది సైన్యం, 9 లక్షల రౌండ్ల మందుగుండు సామగ్రి, 100 బాలిస్టిక్ క్షిపణులు, రాకెట్ లాంచర్లు రష్యాకు పంపినట్టు సమాచారం. దీంతో యుద్ధం ముగింపుపై గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

## భారత్‌తో వాణిజ్య ఒప్పందం
# ఎంతో దూరంలో లేదు: ట్రంప్



భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదిరే సమయం ఆసన్నమైందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. న్యూఢిల్లీపై ట్రంప్ దాదాపు 26శాతం సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. దీనిపై ఒక ఒప్పందం కుదుర్చుకునేందుకు ఇరుదేశాలు చర్చలు జరుపుతున్నాయి. ఈక్రమంలోనే శుక్రవారం (స్థానిక కాలమానం ప్రకారం) ఎయిర్‌ఫోర్స్ వన్‌లో మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో టారిఫ్ చర్చలు గొప్పగా జరుగుతున్నాయని ట్రంప్ తెలిపారు. ఆ దేశంతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి చాలా దగ్గరగా ఉన్నామన్నారు. అంతేకాకుండా భారత్-పాక్‌ల ఘర్షణలకు దిగితే వారితో వాణిజ్య ఒప్పందం చేసుకోవాలనే ఆసక్తి తనకు పోతుందని వ్యాఖ్యానించారు. ఈసందర్భంగా వాణిజ్య చర్చలు జరిపేందుకు పాకిస్థాన్ ప్రతినిధులు కూడా వచ్చేవారం వాషింగ్టన్‌కు రానున్నట్టు తెలిపారు. కాగా.. ఇప్పటికే ఇరుదేశాల మొదటి దశ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు జరుగుతున్నాయి. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్‌తో సమావేశమయ్యారు. ఈ ఏడాది సెప్టెంబరు-అక్టోబరు నాటికి తొలి దశ ఒప్పందాన్ని ఖరారు చేయాలనే లక్ష్యంతో ఉన్నారు. ఈ చర్చల్లో ప్రధానంగా పరస్పర మార్కెట్ల వినియోగం.. స్థానిక నిబంధనల అమలు, టారిఫ్ మినహాయింపులకు పరిమితులపై ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది.

ఏప్రిల్లో ట్రంప్ పలు దేశాలపై టారిఫ్‌ల మోత మోగించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే 90 రోజులపాటు ఈ సుంకాల అమలుకు అమెరికా విరామం ప్రకటించింది. ట్రంప్ విధించిన సుంకాలపై చాలా దేశాలు ప్రతీకార చర్యలకు దిగాయి. అయితే, భారత్ మాత్రం విభిన్నంగా ఆలోచించి.. ప్రతికార సుంకాలకు బదులుగా అగ్రరాజ్యంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై దృష్టి సారించింది. ఇటీవల ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి అడుగులు పడిన సంగతి తెలిసిందే. పరస్పర ప్రయోజనాలకు అనుగుణంగా ఒప్పందం చేసుకునేలా దేశాధినేతలు అంగీకారం తెలిపారు. ఈ నేపథ్యంలోనే చర్చలు జరుగుతున్నాయి.

## ఇండో-పసిఫిక్‌లో
# చైనా దూకుడు అడ్డుకుంటాం

- యూఎస్ రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ వ్యాఖ్యలు



ఇండో-పసిఫిక్ ప్రాంతంపై అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ కీలక వ్యాఖ్యలు చేశారు. సింగపూర్‌లో పర్యటన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనానుంచి ఎదురవుతున్న ఆర్థిక, మిలిటరీ ఒత్తిడి గురించి ప్రస్తావించారు. ఇండో-పసిఫిక్ చైనా దూకుడు ప్రదర్శిస్తే అమెరికా దానిని అడ్డుకుంటుందని పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో చైనా దూకుడు నేపథ్యంలో తైవాన్‌లో సంఘర్షణ తలెత్తే ప్రమాదం ఉందని అంచనా వేశారు. చైనానుంచి ముప్పు ఎదురైనట్లైతే మిత్రపక్షాలకు తాము అండగా ఉంటామని వ్యాఖ్యానించారు.

భౌగోళిక, సముద్ర వివాదాల పరిష్కారంలో, తైవాన్ విషయంలో చైనా ఏకపక్షంగా వ్యవహరిస్తోందని హెగ్సెత్ అన్నారు. భవిష్యత్‌లో బీజింగ్ నుంచి రానున్న ముప్పును.. ముఖ్యంగా తైవాన్‌పై దాని దూకుడు వైఖరిని ఎదుర్కోవడానికి వాషింగ్టన్ విదేశాలలో తన రక్షణను బలోపేతం చేస్తుందని హెగ్సెత్ అన్నారు. తైవాన్‌ను స్వాధీనం చేసుకోవడానికి చైనా చురుగ్గా చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే తరచూ తైవాన్ చుట్టూ సముద్రజలాల్లో యుద్ధ విమాన వాహక నౌకలను మోహరిస్తూ.. బెదిరింపులకు పాల్పడుతోందని అన్నారు.

మరోవైపు పనామా కాలువపై చైనా ప్రభావాన్ని తగ్గించడానికి అందరం కలిసి కృషి చేద్దామని యూరోపియన్ దేశాలకు పిలుపునిచ్చారు. దీనికోసం రక్షణవ్యయాన్ని తమ స్థూల దేశీయోత్పత్తిలో 5శాతానికి పెంచాలని సూచించారు. ఇండో-పసిఫిక్ దేశాలకు అమెరికా మద్దతు ఇవ్వడం వల్ల స్థానిక ప్రభుత్వాలు సాంస్కృతిక.. వాతావరణ సమస్యలపై పశ్చిమ దేశాలతో పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉండదని హెగ్సెత్ అన్నారు.

# మీరు డ్రగ్స్ వినియోగించారా?


## ఎలాన్ మస్క్‌కు మీడియా ప్రశ్న



ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కొన్ని రకాల డ్రగ్సును వినియోగిస్తున్నారంటూ ఓ అంతర్జాతీయ మీడియాలో కథనం వచ్చింది.దీనిపై ఆయనకు ప్రశ్న ఎదురైంది. వైట్‌హౌస్‌లో ఉన్నప్పుడు కూడా డ్రగ్సును వినియోగించారా? అని ఓవిలేకరి ప్రశ్నించగా, అది తప్పుడు కథనాలు రాసిన మీడియా సంస్థ అని మండిపడ్డారు. డోజ్‌శాఖ నుంచి వైదొలిగిన నేపథ్యంలో ఓవల్‌ఆఫీసులో ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. డొనాల్డ్ ట్రంప్‌నకు సన్నిహిత సలహాదారుల్లో ఒకరిగా ఉన్నప్పుడు మస్క్.. విపరీతంగా మాదక ద్రవ్యాలను వినియోగించారని, కెటమిన్ తరచూగా తీసుకునే వారని న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. దాని వల్ల మూత్రాశయ సంబంధిత సమస్యలు వచ్చాయని, ఆయన వెంట ఎప్పుడూ సుమారు 20 పిల్స్ ఉండేవని రాసుకొచ్చింది. ట్రంప్ అధ్యక్ష ఎన్నికల ప్రచారంలోనూ, డోజ్‌కు నాయకత్వం వహించిన సమయంలోనూ వీటి వినియోగం ఎక్కువైందని చెప్పింది. అమెరికా ప్రభుత్వం నుంచి వైదొలిగిన తరుణంలో ఈ కథనం రావడం సంచలనంగా మారింది.

గతంలో తన మాదక ద్రవ్యాల వినియోగం గురించి మస్క్ వెల్లడించిన సంగతి తెలిసిందే. మానసిక కుంగుబాటు నుంచి బయటపడేందుకు వైద్యుడి సూచన మేరకు కెటమిన్ అనే డ్రగ్‌ను తీసుకున్నట్టు చెప్పారు. "అప్పట్లో రోజుకు 16 గంటలు పని చేసేవాడిని. దాంతో నాపై తీవ్ర ఒత్తిడి ఉండేది. నేను ఎక్కువకాలం మానసిక కుంగుబాటులో ఉంటే టెస్లా పనితీరుపై ప్రభావం పడుతుంది. దానిని అధిగమించేందుకే కెటమిన్ తీసుకున్నా. ఒకవేళ ఎవరైనా దానిని పరిమితికి మించి ఉపయోగిస్తే ఏ పనీ సక్రమంగా పూర్తి చేయలేరు" అని వెల్లడించారు. ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో జరిగే పార్టీల్లో మస్క్ తరచూగా పాల్గొంటూ.. నిషేధిత డ్రగ్సును తీసుకుంటున్నారని, ఈ విషయంపై టెస్లా, స్పేస్‌ఎక్స్ సంస్థల బోర్డు సభ్యులు ఆందోళన వ్యక్తంచేశారని గతంలోనూ ఓ మీడియా సంస్థ ప్రచురించిన కథనంపై ఆ సమాధానం ఇచ్చారు.


## గ్రహ శకలాల నుంచి నమూనా
# సేకరణకు చైనా ప్రయోగం



అంగారకుడికి సమీపంలోని 2016 హెచ్‌వో 3 అనే ఒక గ్రహశకలం నుంచి నమూనాలను సేకరించేందుకు చైనా.. గురువారం ఒక వ్యోమనౌకను ప్రయోగించింది.తియాన్వెన్-2 అనే ఈ స్పేస్ క్రాఫ్టును దక్షిణ చైనాలోని అంతరిక్ష కేంద్రం నుంచి లాంగ్ మార్చ్ 3-బి రాకెట్ ద్వారా నింగిలోకి పంపింది. తమ గ్రహాంతర పరిశోధనల్లో ఇది పెద్ద ముందడుగని చైనా అంతరిక్ష పరిశోధన సంస్థ అధిపతి షాన్ జాంగ్డే పేర్కొన్నారు.దీనిద్వారా అనేక వినూత్న ఆవిష్కరణలు సాధ్యమవుతాయని చెప్పారు. విశ్వంపై మానవ అవగాహనను ఇది పెంచుతుందని వివరించారు. భూమి పుట్టుక, నీటి మూలాలు గురించి కొత్త విషయాలు వెల్లడవుతాయని తెలిపారు. ఈ మిషన్ దశాబ్దకాలంపాటు సాగుతుందని పేర్కొన్నారు.

## బార్లముందు
# కోడిగుడ్లు అమ్మేవాడిని..

'ఛావా'తో ఈఏడాది బాలీవుడ్‌లో ఘన విజయాన్ని అందుకున్నారు దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్. విక్కీ కౌశల్ హీరోగా నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సుమారు రూ.800 కోట్లు వసూలు చేసిన విషయం తెలిసిందే. కెరీర్‌పరంగా వరుస సినిమాలతో ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతున్న ఆయన తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. సినిమాల్లోకి రాకముందు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని చెప్పారు. "సినిమాల్లోకి రావాలని అనుకోలేదు. ఎందుకంటే, పరిశ్రమలో తెలిసిన వారెవరూ లేరు. నాలుగేళ్ల వయసప్పుడు మా బంధువులు నన్ను ముంబయికి తీసుకువచ్చారు. ఆరేళ్లకే డబ్బు సంపాదించడంపై శ్రద్ధ పెట్టా. ఆ రోజుల్లో మద్యం దుకాణాల ఎదుట కోడిగుడ్లు అమ్మాను. తర్వాత శివాజీ పార్క్‌లో వడాపావ్ షాప్ నడిపా.కొన్నిరోజులకే దానిని బీఎంసీ సీజ్ చేసింది. అలాంటి సమయంలో స్నేహితుడు ఇచ్చిన సలహా మేరకు గణపతి ఉత్సవాల్లో దేవుడి విగ్రహాల నిమజ్జనానికి వెళ్లేవాడిని. ధనవంతుల నుంచి స్వామి వారి విగ్రహాలు తీసుకుని నిమజ్జనం చేసేవాడిని. అలా చేసినందుకు డబ్బులు ఇచ్చేవారు. ఓరోజు పేపర్ ఫిల్మ్ స్టూడియోలో పనిచేయడానికి మనుషులు కావాలనే ప్రకటన చూశా. అక్కడ ఏం పని ఉంటుందో తెలియదు కానీ డబ్బు కోసం వెళ్లా. ఆ స్టూడియోలో ఫ్లోర్లు,వాష్ రూమ్స్ శుభ్రం చేశా. అక్కడి వారికి టీలు అందించేవాడిని. అలాంటి సమయంలో ఎడిటింగ్, సినిమా మేకింగుకు సంబంధించిన పలు విషయాలుతెలుసుకున్నా.అవి నాకెంతో ఆసక్తిగా అనిపించాయి. కొన్నేళ్లపాటు శ్రమించి చివరకు పరిశ్రమలోకి అడుగుపెట్టా" అని లక్ష్మణ్ చెప్పారు. సినిమాటోగ్రాఫర్ వినోద్ ప్రధాన్‌కు అసిస్టెంట్‌గా పరిశ్రమలో కెరీర్ ఆరంభించారు లక్ష్మణ్. '102 నాటౌట్', 'హిందీ మీడియం', 'డియర్ జిందగీ' వంటి చిత్రాలకు పని చేశారు. 2014లో విడుదలైన 'తాపాల్' అనే మరాఠి చిత్రంతో దర్శకుడిగా తొలి అడుగు వేశారు. 'లూకా చుప్పి', 'మిమీ' వంటి చిత్రాలను తెరకెక్కించారు. ఛత్రపతి శివాజీ కుమారుడు శంభాజీ జీవిత కథతో రూపొందిన 'ఛావా' సినిమా ఆయనకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టింది. ఫిబ్రవరిలో విడుదలైన చిత్రం సినీ ప్రియుల ప్రశంసలు సొంతం చేసుకుంది.




## బ్లో అప్

అకాంక్ష సింగ్





# ఛార్మింగ్ లుక్స్‌తో జయకృష్ణ

తెలుగు చలన చిత్ర పరిశ్రమ ఎంతో గర్వించదగ్గ అతికొద్దిమంది సీనియర్ హీరోస్‌లో పద్మభూషణ్ సూపర్ స్టార్ కృష్ణ ఒకరు. మే 31న ఆయన జయంతి సందర్భంగా ఘట్టమనేని అభిమానులకి పలు ట్రీట్‌లు వస్తున్నాయి. సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన ఖలేజా రీ రిలీజ్ థియేటర్స్‌లో సందడి చేస్తుండగా, ఇదే ఊపులో అతడు రీ రిలీజ్ డేట్ కూడా వచ్చేసింది. మరి ఇది కూడా కృష్ణ జయంతి కానుకే కాగా లేటెస్ట్‌గా ఘట్టమనేని కుటుంబం నుంచి మరో యువ హీరో ఇదే స్పెషల్ రోజున తన కొత్త అధ్యాయాన్ని మొదలు పెట్టాడు. మరి ఆ యువ హీరోనే ఘట్టమనేని జయకృష్ణ. ఛార్మింగ్ లుక్స్‌తో పరిచయం అవుతున్న ఈ యువ నటుడు ఓ బిగ్ ప్రొడక్షన్ హౌస్‌తో తెరంగేట్రం చేస్తున్నాడు. సూపర్ స్టార్ కృష్ణ స్ఫూర్తితో రాబోతున్నాడు. ఆ బ్యానర్, ప్రముఖ దర్శకుడు ఎవరు ఏంటి? అనే వివరాలు ముందు తెలియనున్నాయి.

## సూపర్ స్పీడ్‌తో
# చిరు ప్రాజెక్టు



టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నయనతార హీరోయిన్‌గా దర్శకుడు అనీల్ రావిపూడి తెరకెక్కిస్తున్న లేటెస్ట్ సినిమా అందరికీ తెలిసిందే. చిరునుంచి చాలా కాలంగా మిస్ అవుతున్న కామెడీ యాంగిల్‌ని ఫుల్ ఫ్లెడ్జ్‌డుగా చూపిస్తూ చేస్తున్న సినిమానే ఇది. సినిమా షూటింగ్ రీసెంట్‌గానే మొదలైంది. ఇలా మొదటి షెడ్యూల్‌ని స్టార్ట్ చేసుకున్న సినిమా సూపర్ స్పీడ్‌లో ఈ షెడ్యూల్‌ని ఆల్రెడీ కంప్లీట్ చేసేసిందట. ఇంకా ఒక రోజు ముందే షెడ్యూల్‌ని అనీల్ అండ్ టీం ప్యాకప్ చెప్పినట్టుగా టాక్. ఇలా మొత్తానికి అనీల్ రావిపూడి అండ్ టీం మెగాస్టార్ సినిమాకి పర్ఫెక్ట్ వర్క్‌ని అందిస్తున్నారని చెప్పొచ్చు. ఇక ఇదిలా ఉండగా దీంతోపాటుగా రెండో షెడ్యూల్‌కి కూడా రంగం సిద్ధం చేసినట్టుగా తెలుస్తుంది. మొత్తానికి వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో ఎట్టి పరిస్థితుల్లో ఈ చిత్రం రావచ్చని చెప్పవచ్చు.

## ప్రమోషన్లా..
# కాంటావర్సీలా

యూనివర్సల్ హీరో కమల్ హాసన్ హీరోగా త్రిష,అభిరామి ఫీమేల్ లీడ్‌లో లెజెండరీ దర్శకుడు మణిరత్నం తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రమే "థగ్ లైఫ్". ఈ చిత్రం రిలీజ్ దగ్గరకి వస్తున్న సమయంలోనే ఊహించని విధంగా పలు కాంట్రవర్సీలు రేగాయి. మెయిన్‌గా కమల్ హాసన్ కన్నడ భాష తమిళ్ నుంచే పుట్టిందని చెప్పడం పెద్దఎత్తున వివాదానికి దారి తీసింది. ఇక దీని తర్వాత కమల్ హాసన్ తాను అన్న దానిలో ఎలాంటి తప్పు లేదని నేను క్షమాపణ చెప్పేది లేదని తనని కన్నడలో బ్యాన్ చేసినా సరే చెప్పనని, నేను తప్పు అయితే ఖచ్చితంగా చెప్తాను అని మళ్లీ బోల్డ్ స్టేట్మెంట్ ఇవ్వడం వైరల్‌గా మారగా.. కన్నడ నటుడు శివరాజ్ కుమార్ ఈ సినిమా ఈవెంట్‌కి హాజరయ్యాక ఇచ్చిన స్టేట్మెంట్ మరింత షాకింగ్‌గా మారింది. కమల్‌ని తనకి తండ్రి సమానులు అని మాట్లాడ్డం అటుంచితే తిరిగి కన్నడ ప్రేక్షకులనే నాన్ కన్నడ సినిమాలు మీరు చూడట్లేదా? అంటూ అవమానించేలా మాట్లాడుతున్నారని వారు శివరాజ్‌కుమార్‌పై విమర్శలు చేస్తున్నారు. దీనితో ఈ అంశం మరింత రసవత్తరంగా మారుతుంది. మరి రిలీజ్ నాటికి పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి.



# బాలయ్యకు ఎన్టీఆర్ నేషనల్ అవార్డు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 'గద్దర్ అవార్డ్స్'ను ప్రకటించడంతో సినీ పరిశ్రమ జనాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ సర్కార్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గద్దర్ అవార్డ్స్‌ను ప్రకటించడంతో అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే, తాజాగా తెలంగాణ ప్రభుత్వం మరో ప్రతిష్టాత్మక అవార్డు ప్రవేశపెట్టింది. ఎన్టీఆర్ నేషనల్ అవార్డును స్టార్ హీరో నందమూరి బాలకృష్ణకు అందించనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. దీంతో నందమూరి అభిమానులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఇటీవల నందమూరి బాలకృష్ణకు భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన పద్మవిభూషణ్ అవార్డు ప్రదానం చేసింది. ఇప్పుడు ఇలా తెలంగాణ ప్రభుత్వం ఎన్టీఆర్ నేషనల్ అవార్డు ప్రకటించడంతో అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తనకు ఈ అవార్డు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వానికి, జ్యూరీ సభ్యులకు బాలకృష్ణ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# అదే.. జీవిత సత్యం

జీవితంలో ఏదీ శాశ్వతం కాదని అర్థం చేసుకుంటే ఒత్తిడి ఉండదన్నారు నటి రష్మిక. ఆమె నటించిన ఛావా మంచి విజయాన్ని అందుకుంది. తర్వాత విడుదలైన 'సికందర్' మాత్రం ఆశించిన స్థాయిలో అలరించలేకపోయింది. తాజాగా ఈ విషయంపై రష్మిక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. తన కెరీర్, ఒత్తిళ్ల గురించి ప్రస్తావించారు. "జీవితంలో ఏదీ శాశ్వతం కాదనే విషయం నాకు తెలుసు. గతంలోనూ నేను ఇదే అంశం గురించి పలుమార్లు మాట్లాడాను. ఒకరోజు మనకు అనుకూలంగా అనిపిస్తుంటుంది. మరుసటి రోజు అంతా మారిపోతుంది. నేను ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా నా కుటుంబం, స్నేహితుల నుంచి మద్దతు ఉండడం నా అదృష్టం. ఒడుదొడుకులను ఎదుర్కోవడంలో ఎప్పుడూ అండగా ఉంటారు. నిజం చెప్పాలంటే నటిని అవుతానని ఎప్పుడూ అనుకోలేదు. ఈ రంగంలోకి రావడానికి ప్రణాళికలు వేసుకోలేదు. ఇప్పుడు వెనక్కి తిరిగి చూసుకుంటే నేను ఎంత అదృష్టవంతురాలినో అర్థమవుతుంది" అని చెప్పారు.

"కెరీర్ విషయంలో నేను ఎప్పుడూ స్థిరంగా ఉంటాను. అందరికీ ఇచ్చే సలహా కూడా ఇదే. మనసుకు నచ్చిన పని చేయాలి. కూర్గ్ లాంటి చిన్న పట్టణంలో పుట్టిన నేను.. నేడు ఈ స్థాయిలో ఉన్నానంటే అదే కారణం. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకుసాగాలి. ఈ ప్రయాణంలో కఠినమైన పాఠాలు ఉండవు.. అన్నీ విలువైనవే ఉంటాయి. ఎల్లప్పుడూ ఉత్తమంగా ఉండడానికి ప్రయత్నించండి కానీ.. ఇతరులను సంతోషపెట్టాలనే భారాన్ని మాత్రం మోయకండి. మీ ఆనందంపై దృష్టిపెట్టండి" అని రష్మిక సలహా ఇచ్చారు.

